

# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి



సంపుటి: 1 | సంచిక: 332 | పేజీలు 11 | వెల 4/- | మంగళవారం 18 నవంబర్ 2025


## రైతులకు గుడ్‌న్యూస్

# రేపే అన్నదాత సుఖీభవ

- రెండవ విడతగా రూ.7,000 నిధులు జమ!
- కేంద్రం + రాష్ట్రం = రూ.7,000: రైతుల ఖాతాలో నేరుగా జమ!
- 46,85,838 లక్షల రైతులకు రూ.3135 కోట్లు - నేరుగా ఖాతాల్లో!
- కమలాపురంలో నిధులు విడుదల చేయనున్న సీఎం చంద్రబాబు
- 10,000 మంది రైతులకు ప్రత్యక్ష ప్రసారంలో నిధుల విడుదల
- సులభమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్: నిధులు పొందడం ఇక సులభం!
- అగ్రిటెక్ అండ్ మార్కెటింగ్‌పై ప్రత్యేక అవగాహన
- రైతుల సంక్షేమానికి పెద్ద కదలిక: కేంద్ర-రాష్ట్ర సంయుక్త కృషి




**అమరావతి, నవంబర్ 17(ఎల్లో సింగం):**
రైతులకు పండుగ ముందే! రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 19న "అన్న దాత సుఖీభవ" పథకం రెండో విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడానికి సిద్ధమైంది. ఈ రోజు రైతుల భవిష్యత్తు కోసం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్రం, రాష్ట్రం సంయుక్తంగా రూ.7,000 నిధులను, ప్రతి రైతు ఖాతాలో జమ చేయనున్నాయి. అందులో రూ.2,000 కేంద్ర ప్రభుత్వం, రూ.5,000 రాష్ట్ర ప్రభుత్వం జమ చేయనుంది.

ఈ సాంకేతిక ఆధారిత చర్య ద్వారా 46,85,838 రైతు కుటుంబాలకు రూ.3135 కోట్లు నేరుగా ఖాతాల్లో జమ చేయబడతాయి. రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం రూ.6309.44 కోట్లు రెండు విడతలలో కేంద్రం, రాష్ట్రం కలిపి రైతులకు అందిస్తున్నాయి. ఈ కీలక పథకంపై రైతులు ఆనందంగా ఎదురుచూస్తున్నారు, అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకాలు రైతులకు మరింత ఆర్థిక మద్దతు అందించనున్నాయి.

**రాష్ట్ర ప్రభుత్వం చర్యలు:**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 19న కమలాపురంలో జరిగే కార్యక్రమంలో నిధుల విడుదల ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారంలో రాష్ట్ర వ్యాప్తంగా 10,000 పైగా రైతు సేవా కేంద్రాలలో ప్రసారం చేయనున్నారు. ప్రారంభ వేడుకలో, రైతులకు భవిష్యత్తులో మరింత వృద్ధి కోసం అగ్రిటెక్, మార్కెటింగ్, పంట సాగు వంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయి.

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పక్షంలో:**

పథకం రెండో విడతలో, రాష్ట్రం రూ.2342.92 కోట్లు, కేంద్రం రూ.792.09 కోట్లు జమ చేస్తోంది. 46 లక్షల పైగా రైతులకు నేరుగా నగదు జమ చేయడం అనేది రాష్ట్ర ప్రభుత్వ చర్యలో మరో మైలురాయి. రైతుల పట్ల ప్రగాఢ దృష్టితో ఈ నిధులు వెంటనే అందజేయడం కోసం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

**రైతులకు సులభతర మార్గం**

రైతులకు మరింత సౌలభ్యం కలిగించేందుకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానం సులభతరం చేయబడింది. నవంబర్ 19న రైతులు తమ ఖాతా యాక్టివేషన్ కోసం ముందస్తు సందేశాలు అందుకుంటారు. ప్రతి రైతు ఖాతా నిర్ధారించబడిన తర్వాత నిధులు నేరుగా జమ చేయబడతాయి.

శ్రీకాకుళం జిల్లా టెక్కలి నుండి వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కూడా ఈ ప్రక్రియ పర్యవేక్షించారు. రైతుల ఖాతాల యాక్టివేషన్, ఇన్‌ఆక్టివ్ ఖాతాలు మెరుగు పడటానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అధికారులకు తక్షణ ఆదేశాలు ఇచ్చారు. సందేహాల నివృత్తి కోసం టోల్-ఫ్రీ నంబర్లు అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు.

పథకం ప్రవేశపెట్టడం ద్వారా రైతులకు మానవాళి ప్రయోజనాలు మరియు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చే అవకాశం. పంట ఉత్పత్తికి అధిక ధరలు, భూసార పరీక్షలు, సుస్థిర వ్యవసాయం వంటి అంశాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు సంక్షేమ మార్గాలు క్రియేట్ చేస్తాయి.

పథకంపై సందేహాలు ఉన్న రైతులకు చురుకైన అవగాహన వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తీసుకోవడం, మరియు నియమాలను సులభతరం చేయడం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రైతుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు తీసుకున్న ఈ చర్యలు ప్రతి రైతుకూ నిధులు నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తాయి.

## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి శరవేగం

- ❑ అద్దంకిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రులు నారాయణ, గొట్టిపాటి
- ❑ అభివృద్ధికి అడ్డంకులు తొలగించి, కొత్త దిశలో అడుగులు
- ❑ వైసిపి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డ మంత్రులు
- ❑ సీఎం చంద్రబాబు అపారమైన అనుభవంతో రాష్ట్రం గాడిలో పడింది: మంత్రి నారాయణ
- ❑ అద్దంకి మున్సిపాలిటీలో సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం
- ❑ సుడిగాలి పర్యటనలో నారాయణ ప్రభుత్వం పనుల సమీక్ష



## లారీని ఢీ కొన్న కావేరి ట్రావెల్స్ బస్సు



**నందిగామ(ఎల్లో సింగం):**
నందిగామ శివారులోని అనాసాగరం బైపాస్ వద్ద ఘోర ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుండి విజయవాడకు వెళ్తున్న కావేరి ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు ఓ లారీని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 30 మంది లోనుండి నలుగురికి తీవ్ర గాయాలు పొందారు, మిగిలినవారికి స్వల్ప గాయాలు.

ఘటనా స్థలానికి చేరుకున్న హైవే మొబైల్ సిబ్బంది వెంటనే క్షతగాత్రులను నందిగామ ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ, బస్సు ప్రమాదాలతో ప్రజలలో భయభీతి వ్యాప్తి చెందుతోంది. పోలీస్, రోడ్డు భద్రతా అధికారులు ఘటనకు సంబంధించి దర్యాప్తు ప్రారంభించారు.

# సీఐఐ సదస్సుతో నవ్యాంధ్రకు నూతన శకం ఆరంభం

- ఫలించిన సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి
- వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- విశాఖ కేంద్రంగా వరాల వాన.. ఐటీ సెక్టార్‌కు కొత్త ఊపిరి
- సీఐఐ సమ్మిట్ సక్సెస్.. పెట్టుబడిదారులకు స్వర్గ ధామం ఏపీ

టెక్కలి, నవంబర్ 17(ఎల్లో సింగం):



ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మక వేదికగా విజయవంతంగా పూర్తైన విశాఖ CII సమ్మిట్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభివర్ణించారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి వర్యులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ను పెట్టుబడుల హబ్‌గా మార్చాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చేపట్టిన వ్యూహాత్మక కృషికి ఈ సదస్సు ప్రత్యక్ష ఫలితమని తెలిపారు. గత ఐదేళ్లలో విధ్వంసకర విధానాలతో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన ప్రధాన కంపెనీలు కూడా, కొత్త ప్రభుత్వంలోని స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పద్ధతులకు ఆకర్షితులై తిరిగి ఆంధ్రప్రదేశ్ వైపు మళ్లిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. రెండు రోజుల్లోనే భారీ ఎత్తున పెట్టుబడులు రావడం, 613 ఒప్పందాల ద్వారా రూ. 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16 లక్షలకుపైగా ఉద్యోగాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చాటుతున్నాయని అన్నారు. సదస్సు మొదలుకాకముందే రూ. 3.65లక్షల కోట్ల కొత్త పెట్టుబడులు రావడం, 35 కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకోవడం రాష్ట్రంపై పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. తొలి రోజు ఒక్కరోజే రూ. 8.26 లక్షల కోట్ల భారీ ఒప్పందాలు నమోదవడం చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి మళ్లీ ట్రాక్ పైకి వచ్చిందని అచ్చెన్నాయుడు అన్నారు. పెట్టుబడులు ఒకే ప్రాంతంలో కేంద్రీకృతం కాకుండారాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలలో సమానంగా విస్తరించేలా ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడించారు. పవర్, డ్రోన్స్, రీన్యూవబుల్ ఎనర్జీ, టెక్స్‌టైల్స్ రంగాల్లో రాయలసీమ వేగంగా ఎదుగుతుండగా, కోస్తాంధ్రలో క్వాంటం, ఆక్వా, పెట్రో, పోర్ట్ ఆధారిత పరిశ్రమలు, ఉత్తరాంధ్రలో డేటా టెక్, ఐటి, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్ రంగాలలో ఘన అభివృద్ధి జరుగుతోందన్నారు. ప్రతి జిల్లాకు ప్రాధాన్యం, ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుఇవే నిజమైన వికేంద్రీకరణ లక్ష్యాలని మంత్రి స్పష్టం చేశారు. “సదస్సు విశాఖలో జరిగినా.. పెట్టుబడులు మాత్రం యావత్ రాష్ట్రాన్ని కవర్ చేశాయి. ఈ పెట్టుబడుల సునామీతో ఆంధ్రప్రదేశ్ మళ్లీ భారతదేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా నిలుస్తుంది,” అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# మామిడి రైతులకు మద్దతు ధర కల్పిస్తాం

- ఏ.పి.చంద్రబాబు రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారు
- జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి, ఎంపీ దగ్గుమళ్ళ
- పల్ప్ పరిశ్రమల సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా
- మామిడి పండ్ల యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- జిల్లాలో మామిడి రైతులకు సబ్సిడీని అందించిన రాష్ట్ర ప్రభుత్వం
- బ్యాంకు ఖాతాలో 147 కోట్ల రూపాయల జమ
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు (ఎల్లో సింగం)

మామిడి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి,చిత్తూరు జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి మామిడి పండ్ల పరిశ్రమల యజమానులకు సూచించారు. మామిడి రైతులకు చెల్లించవలసిన బకాయిల విషయంలో అలసత్వం వద్దన్నారాయన. చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన సోమవారం జరిగిన మామిడి పండ్ల పరిశ్రమల యజమానుల సమీక్షా సమావేశానికి చిత్తూరు జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మామిడి రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు.

కే జి మామిడికి రూ. 4 మద్దతు ధర ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలో మామిడి పంటను పండించిన రైతులకు ప్రభుత్వం 4 రూపాయలు సబ్సిడీ మేర 183 కోట్ల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో పరిస్థితులను వ్యవసాయ శాఖ మంత్రి పర్యవేక్షించగా, క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ రైతులతో పలు దఫాలుగా చర్చలు జరిపారన్నారు. తాను కూడా జిల్లా యంత్రాంగంతో ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నానన్నారు. గతంలో మామిడి పంట దిగుబడి అధికంగా ఉండడంతో డిమాండ్ తగ్గి రైతులకు ఆశించిన ధర రాలేదన్నారు. ధర లేని కారణంగా రైతులు నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో గిట్టుబాటు ధరగా రాష్ట్ర ప్రభుత్వం కేజి మామిడికి రూ. 4 మద్దతు ధర ప్రకటించగా, ప్రాసెసింగ్ యూనిట్లు రూ. 8 చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఇందుకు చిత్తూరు జిల్లాలోని రైతులకు 31,929 మంది రైతులకు కే.జి మామిడికి రూ. 4 సబ్సిడీ చొప్పున మొత్తం రూ. 146.84 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందన్నారు. ప్రాసెసింగ్ యూనిట్లు రైతుల క్షేమాన్ని గుర్తుంచుకుని, వారి పట్ల ధాతృత్వంతో ధరలు చెల్లించాలన్నారు. రైతులకు చెల్లించాల్సిన మద్ధతు ధర విషయంలో నిర్ణీత సమయంను నిర్దేశించుకుని ముందుకు వెళ్ళాల్సిందిగా మామిడి గుజ్జు పరిశ్రమల యాజమాన్యంకు సూచించారు. చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ గుజ్జు పరిశ్రమ రైతుల ఉత్పత్తుల పై ఆధారపడి ఉందని, రైతులు సైతం పరిశ్రమల పై ఆధార పడి ఉన్నారన్నారు. గుజ్జు పరిశ్రమలు, మామిడి రైతులు పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని సూచించారు. మామిడి రైతుల ఇబ్బందుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం రూ. 4 సబ్సిడీ ప్రకటించి. పరిశ్రమల నుంచి ఎంత ధర రైతులకు పరిశ్రమ యజమానులు చెల్లిస్తారో.. సమగ్రంగా వివరణ ఇవ్వాలని పల్ప్ పరిశ్రమల ప్రతినిధులను ఆయన కోరారు, ప్రభుత్వం సబ్సిడీ నాలుగు రూపాయలు మంజూరు చేసిందని, గుజ్జు పరిశ్రమలు మద్ధతు ధరలు చెల్లించడంలో జాప్యం జరుగుతున్నదన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో 2.40 లక్షల మెట్రిక్ ల మామిడిని జూన్, జూలై మాసాలలో రైతుల నుండి గుజ్జు పరిశ్రమలకు సమీకరించడంజరిగింద న్నారు. జూలై నెల మధ్యలో మామిడి మార్కెట్ లో ధర పెరిగి రైతులకు మంచి ధరలు వచ్చాయన్నారు. జిల్లాలో కొన్ని గుజ్జు పరిశ్రమలు రైతులకు చెల్లిస్తున్న మద్ధతు ధరలు తమిళనాడు కృష్ణగిరిలో చెల్లిస్తున్న దానికంటే తక్కువగా ఉండడం గమనార్హం అన్నారు. మద్ధతు ధర విషయంలో గుజ్జు పరిశ్రమలు, రైతులు పరస్పర సహకారంతో మాత్రమే అభివృద్ధి చెందాలన్నారు. పల్ప్ పరిశ్రమ ప్రతినిధులు మాట్లాడుతూ యూరోపియన్ దేశాలలో దిగుమతి సుంకాలు ఎక్కువ అవ్వడం వల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని నిస్సహాయత వ్యక్తం చేశారు. మ్యాంగో పల్ప్ పై విధిస్తున్న జిఎస్టిని తగ్గించాలి, మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయాలని ప్రతినిధులు వివరించారు ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ డిడి మధుసూదన్ రెడ్డి, పల్ప్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి శరవేగం

- అద్దంకిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రులు నారాయణ, గొట్టిపాటి
- వైసిపి ప్రభుత్వంపై ఘాటుగా విమర్శలు.. 10 లక్షల కోట్లు అప్పు భారంపై ఫైర్
- అభివృద్ధికి అడ్డంకులు తొలగించి, కొత్త దిశలో అడుగులు
- వైసిపి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డ మంత్రులు
- సీఎం చంద్రబాబు అపారమైన అనుభవంతో రాష్ట్రం గాడిలో పడింది: నారాయణ
- అద్దంకి మున్సిపాలిటీలో సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం
- సుడిగాలి పర్యటనలో నారాయణ ప్రభుత్వం పనుల సమీక్ష

అద్దంకి, నవంబర్ 17(ఎల్లో సింగం):

రాష్ట్రంపై పది లక్షల కోట్లు అప్పుల భారం చేసిన ఘనత ఒక్క వైసీపీకే దక్కుతుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు . బాపట్ల జిల్లా అద్దంకిలో మంత్రి గొట్టేపాటి రవితో కలిసి సుడిగాలి పర్యటన చేశారు.. అభివృద్ధి ప్రదాతలకు అద్దంకి వాసులు అడుగడుగున నీరాజనం పలికారు. ద్వారకానగర్‌లో 4.60 కోట్లతో ఏర్పాటు చేసిన విధ్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభించి.. 7.25 కోట్లతో సిమెంట్ కాలువలు ,స్మశాన వాటికల ప్రహరీల నిర్మాణానికి మంత్రి నారాయణ శంకుస్థాపన చేశారు ..అనంతరం పాత పసుపర్తి పాలెంలో 15 లక్షలతో ఆధునీకరించిన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించి..ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 238 మంది విద్యార్థినీ ,విద్యార్థులకు సైకిల్స్ ను పంపిణీ చేశారు. జూనియర్ కాలేజ్ లో 25 లక్షలతో నిర్మించిన డైనింగ్ హాల్ భవనాన్ని ప్రారంభించి..మున్సిపల్ కార్యాలయంలో 58 మందికి ఇంటి నివేశన స్థలాల పట్టాలు పంపిణీతో పాటు డ్వాక్రా మహిళలకు 50 వేల రూపాయల చెక్కును అందజేశారు.

అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ అద్దంకిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ,ప్రారంభోత్సవాలు చేశానన్నారు.. 238 మంది జూనియర్ కాలేజీ విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేశామన్నారు.

గతప్రభుత్వం హౌసింగ్ ప్రాజెక్టులను గందరగోళం చేసిందని మండిపడ్డారు..2014 లో 7 లక్షల టిడ్కో ఇళ్లకు టీడీపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. తొలివిడతలో 5లక్షల ఇళ్ల నిర్మాణానికి గ్రౌండింగ్ చేసామన్నారు. అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ వాటిని 2 లక్షలా 62 వేలకు కుదించిందని, వాటినీ అసంపూర్తిగా వొదిలేసిందన్నారు. కాంట్రాక్టర్లకు 4 వేల కోట్ల బకాయి పెట్టి వెళ్ళిందని, అస్తవ్యస్త పాలనతో రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసేసిందని. రాష్ట్రంపై పదిలక్షల కోట్ల అప్పు భారం మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సీఎం చంద్రబాబు అపార అనుభవంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతోందన్నారు. టిడ్కో ఇళ్ళ సమస్య పరిష్కరించమని సీఎం చంద్రబాబు ఆదేశించారని, టిడ్కో ఇళ్లను అన్ని హంగులతో జూన్ కి పూర్తి చేస్తామన్నారు. గతప్రభుత్వం చెత్త పన్ను వసూలు చేసి 85 లక్షల టన్నుల చెత్త వదిలి వెళ్ళిందన్నారు. ఏడాదిలో చెత్తను తొలగించాలని సీఎం ఆదేశించారాని.. గడువులోగా చెత్తను పూర్తిగా తొలగించిన అధికారులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

వైఎస్సార్సీపీ హయాంలో అమృత్ స్కీమ్ కింద 8500 కోట్లు వచ్చిందని..మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వక నిధులు వెనక్కి వెళ్లాయన్నారు. సీఎం చంద్రబాబు చొరవతో ఆ నిధులు వెనక్కి వచ్చాయన్నారు..అద్దంకిలో ప్రతీ ఇంటికీ కుళాయి కనెక్షన్ కి 111 కోట్లు ప్రభుత్వం కేటాయించించిందని మంత్రి తెలిపారు. అద్దంకి సర్వతోముఖాభివృద్ధికి నా సంపూర్ణ సహకారం అందిస్తాం అన్నారు.

మంత్రి గొట్టిపాటి రవి కోరిన నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం టిడ్కో ఇళ్లను సర్వనాశనం చేసి అభివృద్ధిని గాలికి వొదిలేసిందన్నారు..రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసారని, ఒక్క అవకాశం అని వచ్చి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసారని ఆరోపించారు..కూటమి పాలనలో మళ్ళీ మంచిరోజులు వొచ్చాయని, మంత్రి నారాయణ సహకారంతో అద్దంకి మున్సిపాలిటీలో అభివృద్ధికి బాటలు వేసామన్నారు. ఈరోజు చాలా పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం పిలవగానే అద్దంకికి వచ్చిన మంత్రి నారాయణకు అభినందనలు తెలిపారు. నారాయణ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ స్కూల్స్‌ని తీర్చిదిద్దుతున్న గొప్పవ్యక్తి మంత్రి నారాయణ అని కొనియాడారు. మంచి మనసుతో ప్రభుత్వ స్కూల్స్ అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి కుమార్తె షరిణికి అభినందనలు తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

- ఏపీఎస్‌ఆర్టీసీ ఉపాధ్యక్షుల మునిరత్నం పిలుపు

- శాంతిపురం మండలంలో టిడిపి సమన్వయ కమిటీ సమావేశం
- చంద్రబాబు హామీల నెరవేర్పు.. కుప్పం అభివృద్ధికి కృషి
- కుప్పం కోసం కృష్ణా జలాలు, పారిశ్రామిక అభివృద్ధి
- 2019-24లో వైసిపి ఆగడాలకు ధీటుగా టిడిపి కుటుంబ రక్షణ
- టిడిపి అభ్యర్థుల గెలుపు కోసం సమన్వయం, కార్యకర్తల కృషి

కుప్పం రూరల్, నవంబర్ 17, (ఎల్లో సింగం ప్రతినిధి):



శాంతిపురం మండల పరిధిలో జరిగిన టిడిపి సమన్వయ కమిటీల వేదికగా స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఏపీఎస్‌ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం పిలుపునిచ్చారు. శాంతిపురం మండల పరిధిలోని చెంగుబల్ల, 121 పెద్దూరు గ్రామాలలో సోమవారం నాడు మండల టిడిపి అధ్యక్షులు నందిగాం ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాలకు ఏపీఎస్‌ఆర్టీసీ ఉపాధ్యక్షులు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో దేశం అభివృద్ధి వైపు పరుగులు పెడుతోందని, ప్రజల సంక్షేమాన్ని సైతం కూటమి ప్రభుత్వం విస్మరించడం లేదని అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నట్టు తెలిపారు. ఒకవైపు ప్రజల సంక్షేమాన్ని, మరోవైపు రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఘనత కేవలం బాబుకే దక్కిందన్నారు. ప్రత్యేకించి కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని, ఇందులో భాగంగానే కుప్పం కు కృష్ణా జలాలను తీసుకురావడం జరిగిందన్నారు. అంతేకాక స్థానికంగా పారిశ్రామిక అభివృద్ధిని సాధించి, నిరుద్యోగ నిర్మూలనకు సైతం ఎనలేని కృషి చేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యంగా 2019 24 మధ్యకాలంలో వైసిపి అరాచకాలకు బలి అయిన తెలుగుదేశం కుటుంబ సభ్యులను సైతం రక్షించుకున్న ఘనత బాబుకే దక్కిందన్నారు. ఆనాడు వైసిపి ఆగడాలలు ఎదిరించి, టిడిపి బలోపేతానికి పనిచేసిన ప్రతి ఒక్కరిని గుర్తుంచుకొని, వారికి పార్టీలో సముచిత స్థానాన్ని కల్పిస్తున్నట్టు తెలిపారు. అలాగే నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరు స్థానిక నాయకులతో పాటు కార్యకర్తలతో సమన్వయమై పార్టీ బలోపేతానికి పని చేయాలని సూచించారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజలలోనికి తీసుకెళ్లి, జరగబోవు స్థానిక ఎన్నికలలో కుప్పం నియోజకవర్గ పరిధిలో అన్ని స్థానాలలో టిడిపి అభ్యర్థుల గెలుపుకు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాంతిపురం మండల పరిధిలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గేట్ వే ఇండియాగా విశాఖపట్నం మారనుంది

## పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర




**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
దేశంలో విశాఖపట్నం త్వరలో గేట్ వే ఇండియాగా మారనుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. విశాఖపట్నంలో ఈనెల 14, 15 తేదీల్లో నిర్వహించిన సి ఐ ఐ ఏపీ 30 వ భాగస్వా మ్య సదస్సులో పాల్గొని వచ్చిన ఎమ్మెల్యే విజయచంద్ర సోమవారం పార్వతీపురంలో విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేష్ సారధ్యంలో జరిగిన సిఐఐ సదస్సులో జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు వివిధ రంగాల ప్రతినిధులు తరలివచ్చి కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో సుమారు 13 లక్షల కోట్ల పెట్టుబడులు ముందుకు వచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలలోనే 613 ఒప్పందాలతో సుమారు 17 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. అయితే సీఎం ఈ లక్ష్యాన్ని 20 లక్షల కోట్లకు పెంచి రానున్న ఐదేళ్లలో 50 లక్షల మందికి ఉద్యోగావకా శాలు కల్పించే లక్ష్యంతో అడుగులు వేస్తు న్నారన్నారు. విశాఖపట్నం తో పాటు రాయ లసీమను కూడా అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నో ప్రతిపా దనలు సిద్ధం చేశారన్నారు. దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా మంత్రి లోకే ష్ ఎంతోకాలంగా ప్రయత్నాలు సాగించారని, ఆయన కృషి ఫలితంగానే విశాఖపట్నం అభివృద్ధి చెందనుం దన్నారు. రానున్న మూడున్నరేళ్లలో సీఐఐ ఒప్పందా లను అమల్లోకి తీసుకువచ్చేందుకు కూట మి ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు.గత ప్రభుత్వ హయాంలో వచ్చిన పెట్టుబ డిదా రులకు వేధింపులకు గురి చేయడం వల్ల వారు వెనక్కి వెళ్లిపోయార న్నారు అనంత పురంలో హార్టికల్చర్, ఫుడ్ పార్క్, రాయల సీమలో డ్రోన్ ఎలక్ట్రానిక్ సిటీ, విశాఖప ట్నంలో డేటా సెంటర్లు, పార్వతీపురంలో ఐదు ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్లను ఏర్పాటుకు ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు.ఈ సమావే శంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# నందిగామలో డీజీ లక్ష్మీ సెంటర్ ప్రారంభం

## -ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్**
పట్టణంలోని గాంధీ సెంటర్ నందు మున్సిపల్ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డీజీ లక్ష్మీ సెంటర్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, మహిళల ఆర్థిక అభివృద్ధికి స్వయం ఉపాధి అవకాశాల విస్తరణకు మెప్మా చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. డీజీ లక్ష్మీ సెంటర్ ద్వారా మహిళలకు నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి శిక్షణలు, ఆర్థిక సాయం, వనరుల సమన్వయం వంటి సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమని వెల్లడించారు. మహిళలు శ్రమిస్తే కుటుంబం అభివృద్ధి చెందుతుందని, కుటుంబం అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి దిశగా పయనిస్తుందని తంగిరాల సౌమ్య తెలియజేశారు.నందిగామలో మహిళలకి మరిన్ని అవకాశాలు, మరిన్ని ప్రోత్సాహక పథకాలు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. స్థానిక మహిళలకు ఈ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని, నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు ఇది ఒక వేదికగా మారుతుందన్నారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సెంటర్‌లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు.కార్యక్రమంలో చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి,కూటమినేతలు మున్సిపల్ అధికారులు, మెప్మా ప్రాజెక్టు సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్.ఎస్ బస్సు సమస్యపై డిపో మేనేజర్‌కు వినతి పత్రం



**రాజంపేట (ఎల్లో సింగం ప్రతినిధి)**
భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్ సూచనల మేరకు నందలూరు రైల్వే స్టేషన్ నుంచి రాజంపేట రైల్వే స్టేషన్ వైపు విద్యార్థులు,ఉద్యోగులు, వ్యాపార వేత్తలు,సాధారణ ప్రజలు రోజూ ప్రయాణించే ఆర్టీసీ బస్ సర్వీసులను పునరుద్ధరించాలని కోరుతూ స్థానిక ప్రజా ప్రతినిధులు రాజంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ మాధవి లత వినతి పత్రం అందజేశారు.గతంలో నందలూరు రాజంపేట మధ్య నడిచిన ఆర్టీసీ బస్సు సర్వీసులు నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.విద్యార్థులు కళాశాలలకు వెళ్లడానికి,ఉద్యోగులు విధులకు చేరుకోవడానికి, వృద్ధులు మరియు మహిళలు అత్యవసర సేవల కోసం ప్రయాణించే సందర్భాల్లో ప్రత్యామ్నాయ వాహనాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు వినతి పత్రంలో వివరించారు. ముఖ్యంగా పేద కుటుంబాలకు ప్రైవేటు వాహన ప్రయాణం భారం అయ్యిందని,తోగురపేట, పాటూరు,నాగిరెడ్డిపల్లి నుండి విద్యార్థులు కాలేజీ మరియు స్కూలుకు వెళ్ళడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.ఈ మార్గంలో బస్సు పునరుద్ధరణ అత్యవసరమని తెలిపారు. వారి వినతి పత్రాన్ని స్వీకరించిన డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించారు. సమస్యపై వీలైనంత త్వరగా బస్సు సర్వీసులను పునఃప్రారంభం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు రాచూరి మురళి,వీరబల్లి జయ కుమార్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు పఠాన్ మెహర్ ఖాన్,హ్యూమన్ రైట్స్ ఉమ్మడి జిల్లా చైర్మన్ డాక్టర్ డేవిడ్ కళ్యాణి రాజు,జనం పత్రిక విలేఖరి కిరణ్ పాల్గొన్నారు.

# వెంకట సీతారామయ్య, దివ్యశ్రీ దంపతులను ఆశీర్వదించిన విక్కుర్తి



**బాపట్ల ఎల్లో సింగం న్యూస్**
నూతన దంపతులు వెంకట సీతారామయ్య, దివ్యశ్రీ దంపతులను ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట ఆశీర్వదించారు.శిర్విశెట్టి వెంకట కుటుంబ సీతారామాంజనేయులు, క్షోణిజ దంపతుల కుమార్తె దివ్యశ్రీ అలాగే బాపట్ల జిల్లా కొల్లూరు గ్రామ వాస్తవ్యులు సమ్మెట శివరామ కృష్ణ ప్రసాద్, వేదవతి దంపతుల కుమారుడు వెంకట సీతారామయ్య లకు 15వ తేదీ శనివారం రాత్రి అవనిగడ్డ నుంచి కోడూరు రోడ్డులోని %ూ% కన్వెన్షన్ హాల్ లో వివాహం జరిగింది. కొల్లూరు గ్రామంలో గల గృహంలో వివాహ రిసెప్షన్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం నవ దంపతులు వెంకట సీతారామయ్య, దివ్యశ్రీ దంపతులను విక్కుర్తి శ్రీనివాస్ ఆశీర్వదించారు.కార్యక్రమంలో విక్కుర్తి రాంబాబు, పులిగడ్డ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

### షేక్.అబ్దుల్ అజీమ్



ముస్లీం మైనార్టీ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ముస్లీంలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్ ఒక ప్రకటనలో తెలియజేశారు .ఇమామ్, మౌజన్లకు వేతనాలకు నిధులు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇమామ్లు, మౌజన్లకు ఇవ్వాల్సిన వేతనాలను వైసీపీ ప్రభుత్వం 2024 ఏప్రిల్,మే,జూన్ నెలల వేతనాలు పెండింగ్ పెట్టారు.కూటమీ ప్రభుత్వం వచ్చాకా ఆ మూడు నెలల జీతంతో పాటు 2024 జూలై,నుంచి డిసెంబర్ వరకు వేతనాల కోసం రూ.45 కోట్లను 2025 ఫిబ్రవరి లో విడదల చేశారు.ఇప్పుడు 2025 జనవరి నుంచి సెప్టెంబర్ వరకు ఉన్న 9 నెలల వేతనాల కోసం మరో రూ.90 కోట్లు విడుదల చేశారని తెలిపారు.మైనార్టీ శాఖ మంత్రి కేఎండి.ఫరూక్,కొండేపి నియోజకవర్గ శాసనసభ్యులు మరియు మంత్రివర్యులు డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి గారికి మైనార్టీల తరుపున కృతజ్ఞతలు తెలిపారు తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్.

# సమన్వయ కమిటీ సమావేశం





**కుప్పం నవంబర్ 17(ఎల్లోసింగం)**
మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ,కడ పొలిటికల్ చైర్మన్ కంచర్ల శ్రీకాంత్ ఆదేశానుసారం, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ పి ఎస్ మునిరత్నం మరియు,పీఎంకే యుడిఏ చైర్మన్,శ్డాక్టర్ సురేష్ ,సూచనలతో,కుప్పం మండలంమహమ్మద్ పురం సమన్వయ కమిటీ సమావేశం జరిగినది.ఈ సమావేశం నందు పార్టీష్టత లోకల్ బాడీ ఎలక్షన్ గురించి సమన్వయ కమిటీలో చర్చించడం జరిగింది మరియు సమన్వయ కమిటీ బాధ్యత విధివిధానాలు గురించి చర్చించడం అయినది.ఈ సమావేశం నందు సభ్యులు పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ , కడ అడ్వైజర్ రామచంద్రన్ , సింగల్ విండో చైర్మన్ కృష్ణమూర్తి , క్లస్టర్ ఇంచార్జ్ హైదర్ వలీ మరియు శ్రీనివాసులు యూత్ అధ్యక్షులు కనకరాజ్ మరియు మైనారిటీ అధ్యక్షులు మున్ ఆఫ్, అక్మల్, తిమ్మరాజు,మరియు యూనిట్ ఇన్చార్జ్ దివాకర్ పార్టీ అధ్యక్షులు బూత్ కమిటీలు కో బూత్ కమిటీలు ,మండల ఐటీడీపి అధ్యక్షులు గుణశేఖర్ ,తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మిత్రులు పాల్గొనడం జరిగినది.

# రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలి

## అడ్డాపుశీల శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, ముఖ్యమంత్రికి మరింత శక్తి సామర్థ్యాలు కల్పించాలని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామిని వేడుకున్నానని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. సోమవారం పార్వతీపురం మండలం అడ్డాపుశీల గ్రామంలో గల శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సందర్శించారు. ముందుగా స్వామివారికి అర్చకుల మంత్రోచ్చరణల మధ్య పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రసాదాన్ని పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆలయం ఈ కాశి విశ్వేశ్వర స్వామి ఆలయమని, ప్రపంచంలోనే అతిపెద్ద నంది కలిగిన ఆలయం అని, ఎంతో చరిత్ర కలిగిన ఈ ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలని, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని, ఆయనకు శక్తిని కల్పించాలని, నియోజకవర్గంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, నిరుద్యోగులకు ఉద్యోగులు రావాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, నిరుద్యోగులకు ఉద్యోగులు రావాలని, ప్రజలంతా ఆనందంగా సంతోషంగా ఉండాలని భగవంతుని వేడుకున్నానని అన్నారు. అలాగే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి నాకు కావలసిన శక్తిని కల్పించాలని వేడుకున్నానని అన్నారు. ఈ ఆలయానికి వచ్చినప్పుడల్లా ఎంతో మనశ్శాంతి కలుగుతుందని అన్నారు. అలాగే ఎంతో చరిత్ర కలిగిన ఈ ఆలయాన్ని టెంపుల్ టూరిజం లో చేర్చడం జరిగిందని అన్నారు. ఈ ఆలయం నాకు ఒక సెంటిమెంట్ అని, ఇక్కడికి వచ్చి ఏది కోరుకున్న జరుగుతుందని నమ్మకం నాకు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు వురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...



# రైతులు రసాయన ఎరువులు వాడడం తగ్గించాలి

**-డిస్ట్రిక్ పొలంబడి ఎకుట్రేనల్ ఇవాల్యుయేటర్ ఎ రాధ**

**-మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్**

ఎల్లో సింగం న్యూస్ హొళగుంద నవంబర్ 17
రైతులు రసాయన ఎరువులు వాడడం తగ్గించాలనీ డిస్ట్రిక్ పొలంబడి ఎకుట్రేనల్ ఇవాల్యుయేటర్ ఎ రాధ మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ రైతులకు సూచించారు ఈ సందర్భంగా సోమవారం హొళగుంద గ్రామంలో వరి పంటలో ఇండి జి ఏ పీ పొలంబడి కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్, డిస్ట్రిక్ పొలంబడి ఎకుట్రేనల్ ఇవాల్యుయేటర్ %ూ%. రాధ అధర్యంలో నిర్వహించారుఇండి జి ఏ పీ పొలంబడి ద్వారా రైతులు పురుగు మందులు తక్కువగా వాడి వరి పంటను పండించాలనీ రైతన్నలకు సూచించారువాటి స్థానంలో సేంద్రియ ఎరువులు వాడకం వల్ల పర్యావణంను పరిరక్షించడమే గాక నాణ్యమైన దిగుబడులు పొందవచ్చు అన్నారురసాయన ఎరువులు వాడకం తగ్గించడం వల్ల ప్రజలు ప్రమాదకర బారిన పడకుండాం కాపాడు కోవడమే కాకుండా ప్రకృతిని




కుండా సంరక్షించడం జరుగుతుందన్నారుఅలాగే ఆర్ జి ఎల్ 7034 రకం మినికిట్ తో పండించిన వరి పొలంను సందర్శించడం జరిగిందన్నారుఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ విరుపాక్షి, వి ఏ ఏ శివకృష్ణ నాయిక్, వీహెచ్ఏ రమేష్, తొందరి తొలకరి ఎఫ్ పి ఓ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, రైతులు గవి సిద్దప్ప, జంబప్ప, సిద్దార గౌడ్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ఇంటి గుత్తాలను ఆన్లైన్లోనే కట్టించండి

## ఆదోని డివిజనల్ అభివృద్ధి అధికారి బాలకృష్ణారెడ్డి

ఎల్లో సింగం న్యూస్ హొళగుంద నవంబర్ 17
ఇంటి గుత్తాలను ఆన్లైన్లోనే కట్టించాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదోని డివిజనల్ అభివృద్ధి అధికారి బాలకృష్ణారెడ్డి తెలిపారు ముందుగా మండల పరిధిలోని నాగర్కన్వి గ్రామాన్ని అదోని డివిజినల్ అభివృద్ధి అధికారి బాలకృష్ణ రెడ్డి సందర్శించి గ్రామంలో స్వామిత్వ గ్రామ సభ నిర్వహించినట్లు బాలకృష్ణ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా సోమవారం గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ఇళ్ల స్థలాల కొలతలు పూర్తయ్యాయి, మరియు 9(2) నోటీసులు జారీ చేశామని వారు అన్నారు
ఇళ్ల స్థలాల కొలతలపై ఏవైనా సందేహాలు ఉన్నపక్షంలో ఒక వారంలోపుగా సంబంధిత డిప్యూటీ ఎంపీడీవో లేదా డిప్యూటీ తహసీల్దార్ అప్పీలు చేసుకోవచ్చన్నారు అధికారులు పరిశీలించి తక్షణమే సరైన చర్యలు తీసుకుంటారని ఆయన తెలిపారు.
అనంతరం పంచాయతీ అభివృద్ధి అధికారులు పి డి ఓ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో మరియు ఎంపీడీవో లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు పలు అంశాలపై సమగ్రంగా సమీక్షించి స్పష్టమైన సూచనలు జారీ చేశామన్నారు ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు ఈ అంశాలపై కట్టుబడి ఉండాలని వారు సూచించారు
హౌస్ ట్యాక్స్ వసూళ్లు
నాన్-ట్యాక్స్ వసూళ్లు
మంచినీటి సరఫరా సమస్యలు
శానిటేషన్ కార్యక్రమాలు
డోర్ టు డోర్ చెత్త సేకరణ పర్యవేక్షణ
ఎస్ డబ్లు పి సి షెడ్ల నిర్వహణ
ఓ హెచ్ ఆర్ ఎస్ లో ట్యాంకుల శుభ్రపరిచడం
కాలువలు, డ్రైనేజ్ శుభ్రత
అన్ని పంచాయతీ అభివృద్ధి అధికారులు ఉదయం 7 గంటలకు గ్రామాలకు వెళ్లి, డోర్ టు డోర్ ట్యాక్స్ వసూళ్లను పర్యవేక్షించాలని ఆయన పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు.
అలాగే అన్ని రకాల పన్నులు స్వర్ణ గ్రామపంచాయతీ పోర్టల్ ద్వారా





మాత్రమే ఆన్లైన్లో వసూలు చేయాలని, ఎవరూ ఆఫ్లైన్ వసూళ్లు చేయరాదని కఠిన ఆదేశాలు జారీ చేశారు.
ప్రజలకు అవసరమైన సేవలు అందుబాటులో ఉండేందుకు అందరూ గ్రామపంచాయతీ కార్యదర్శులు కార్యాలయంలో అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు.
ఈ సమావేశం లో ఎంపీడీఓ విజయ లలిత, డిప్యూటీ ఎంపీడీఓ, చక్రవర్తి పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



సీతంపేట ఎల్లోసింగం)
భామిని మండలంరైతులకు శుభవార్త. పత్తి రైతులకు నేరుగా లాభం చేకూర్చేందుకు భామిని ఎఫ్ సి గోడౌన్ వద్ద పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించబడింది. సోమవారం ఈ కేంద్రాన్ని పాలకొండనియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పత్తి పంటకు ప్రభుత్వం క్వింటాకు ?8,110 మద్దతు ధర నిర్ణయించడం రైతు సంక్షేమానికి నిదర్శనమన్నారు. బహిరంగ మార్కెట్లో ధరలు మారుతూ ఉండటం వల్ల నష్టం వాటిల్లే అవకాశం ఉండటంతో, ప్రభుత్వ కొనుగోలు కేంద్రం ద్వారా అమ్మితే రైతులు నష్టాలకు గురి కాకుండా నేరుగా ఎంఎస్పి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు కేంద్రాన్ని వినియోగించుకోవాలని, బిల్లింగ్, తూకం, చెల్లింపులు పూర్తిగా పారదర్శకంగా జరుగుతాయని భరోసా ఇచ్చారు. రైతులు పత్తిని మార్కెట్కి తెచ్చే సమయంలో అవసరమైన దస్తావేజులు వెంట తెచ్చుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ బిడ్డిక సంధ్యారాణి జీసీసీ డైరెక్టర్ నిమ్మల నిబ్రహ్మ రైతు సంఘాల ప్రతినిధులు, కూటమి నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కె.సి.తిమ్మారెడ్డి 108వ జయంతి వేడుకలు

ఎల్లో సింగం న్యూస్ హొళగుంద నవంబర్ 17
హొళగుంద మండల పరిధిలోని ఇంగలదహాల్ గ్రామంలో సవర్గీయులు శ్రీ కె.సి.తిమ్మారెడ్డి 108వ జయంతి వేడుకలను



యూత్ అసోసియేషన్ కార్యదర్శి చనద్రశేఖర్ మరియు ఎంపీటీసీ మల్లికార్జున ఈ వేడుకలను నిర్వహించారు. ఆయన విగ్రహానికి పులామాల వేసి నివాళు లర్పించారు అనంతరాం ఆయన చేసినట్టు వంటి అభివృద్ధి గ్రామానికి విద్యా సంస్థలు పాఠశాలలు,వసతి గృహం, టెలిఫోన్ ఎక్సచేంజ్, పోస్ట్ ఆఫీస్ వంటి కార్యక్రమాలను అందరికి తెలియజేశారు. అనంతరం యూత్ సభ్యులు మాట్లాడుతూ ఆయన ఆశయ సాధన కోసం ఎల్లపుడు ముందు ఉండి గ్రామ సమస్యలపై పోరాడుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యూత్ అసోసియేషన్ సభ్యులు పాండు, బోడి,రాజు,రఫీ,మూకన్న, మల్లికార్జున, కార్తిక్,కుమార్,వినోద్ పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున

# దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పట్టువస్త్రాల సమర్పణ

**తిరుపతి, (ఎల్లో సింగం)**

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సోమవారం రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయానికి చేరుకున్న మంత్రివర్యులకు టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు, అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం ప్రసాదాలు అందజేశారు. అనంతరం మంత్రివర్యులు మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ, సిఎం చంద్రబాబు ఆలోచనల మేరకు టిటిడి ఆలయాల్లో అన్నప్రసాదాలు పంపిణీకి చర్యలు చేపట్టామన్నారు.





రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాలకు భక్తుల సంఖ్య పెరుగుతోందని, అందుకు తగ్గట్టుగానే చర్యలు చేపట్టామన్నారు. తిరుచానూరు బ్రహ్మోత్సవాల్లో పంచమి తీర్థం రోజున దాదాపు 50 వేలకు పైగా భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించామన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల కోసం టీటీడీ అన్ని వసతులు కల్పించిందన్నారు. ఈ నెల 20, 21 తేదీల్లో రాష్ట్రపతి గౌరవనీయులు ద్రౌపది ముర్ము తిరుచానూరు, తిరుమలలో శ్రీ పద్మావతీ అమ్మవారిని, శ్రీవారిని దర్శించుకునేందుకు వస్తున్నారని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విజివో గిరిధర్, ఏవీఎస్వో రాధాకృష్ణ మూర్తి, టిటిడి ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను నాణ్యతతో చేపట్టండి

## ఆర్ అండ్ బి డి ఈ వెంకటేశ్వర్లు

**ఎల్లో సింగం న్యూస్ హొళగుంద నవంబర్ 17**

మండల కేంద్రమైన హొళగుంద లోని రోడ్డులకు మహర్దశ వచ్చిందని రోడ్డు నిర్మాణం పనులు నాణ్యత తో కూడిన రోడ్డులు వేయాలని ఆర్ అండ్ బి డి ఈ వెంకటేశ్వర్లు సుగుణ కన్స్ట్రక్షన్స్ మేనేజర్ రఘునాథ్ రెడ్డికి తెలిపారు ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ స్థానిక వాల్మీకి సర్కిల్ నుండి బస్టాండ్ వరకు అద్వానంగా ఉన్న రోడ్డును ఒక కోటి 48 లక్షల రూపాయలతో 608 మీటర్లు ఏడు అడుగుల వెడల్పుతో సిసి రోడ్డు పనులు చేపడతామని వారు తెలిపారు అలాగే సినిమా రోడ్డులో మన గ్రోమోర్ నుండి కోగిలతోట రోడ్డు క్రాస్ వరకు 102 మీటర్లు 5.5 వెడల్పుతో సిసి రోడ్డు అయోధ్య నగర్ లోని బీటీ రోడ్డు వేస్తామని వారు తెలిపారు ఈ కొత్త రోడ్డు నిర్మాణ పనులు అనంతపురం జిల్లా సుగుణ కన్స్ట్రక్షన్స్ వారు చేపడతారని ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు గ్రామంలోని రోడ్డు నిర్మాణ పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు అలాగే దేవరగట్టులో రెండు కోట్లు 20 లక్షల నిధులు మంజూరు అయ్యాయని ఈ రోడ్డు పూర్తి అయిన వెంటనే ఆ రోడ్డు



పనులు కూడా చేపడతామని వారు తెలిపారు దానాపురం టు హేబ్బటం 12 కిలోమీటర్ వరకు 7 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు కు నిధులు మంజూరు అయ్యాయని వారు అన్నారు త్వరలోనే హెబ్బటం నుండి హొళగుంద వరకు నిధులు మంజూరు అవుతాయని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ ఎన్ బి ఏ ఈ సాయి సురేష్ కూటమి నాయకులు వీరేంద్ర డిఎస్ భాష దుర్గాప్ప తదితరులు పాల్గొన్నారు

# అసమానతలు లేని విద్యావిధానం కావాలి

## -గుమ్మడి నర్సయ్య, ఇల్లందు మాజీ శాసనసభ్యులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం**




మణుగూరు.ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 23వ మహాసభ సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ సెంటర్ వరకు మహాసభల జయప్రదానికై భారీ ప్రదర్శన నిర్వహించారు. తొలుత పిడిఎస్ యూ సీనియర్ నాయకులు బానోత్ నరేందర్ బిగిపిడికిలి జెండాను ఆవిష్కరించారు. దేశంలో అసమానతలు లేని విద్యావిధానం కోసం విద్యార్థులు పోరాడాలనీ, మణుగూరులో బత్తుల వెంకటేశ్వరరావు నగర్ లో జరుగుతున్న పిడిఎస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 23వ మహాసభల్లో ప్రారంభ సభలో మాట్లాడిన ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య విద్యార్థులకు పిలుపునిచ్చారు.పాలక ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి విద్యారంగంలో నూతన విద్యా విధానం పేరుతో మతతత్వ భావాల్ని చాప కింద నీరులా వ్యాప్తి చేస్తోందని అన్నారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో భగత్ సింగ్, అంబేద్కర్, గాంధీజీ వంటి జాతీయ నాయకుల చరిత్రలను, శాస్త్రీయతను పెంపొందించే అంశాలు డార్విన్ జీవ పరిణామ క్రమ సిద్ధాంతం తొలగిస్తున్నారనీ అన్నారు. మొఘలుల చరిత్రను పాఠ్యాంశాల్లోంచి తొలగించి చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ దేశ జాతీయ ఉద్యమానికి సంబంధంలేని సావర్కర్ హెగ్డే వార్ ల చరిత్రలను పాఠ్యపుస్తకాలలో పొందుపరుస్తున్నారని అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ ఈ దేశానికి ప్రమాదకరమని, వారి భావాజాలం మొత్తం దేశానికే అత్యంత ప్రమాదకరమైనదనీ అన్నారు. సంపన్న వర్గాలకు, అట్టడుగు వర్గాలకు ఒకే రకమైన విద్య అందాలని, ప్రభుత్వ విద్యాసంస్థల ద్వారా అది సాధ్యపడుతుందని, ప్రైవేటు విద్యాసంస్థలతో అంతరాలు మరింత పెరిగిపోతాయని ఆయన అన్నారు. పిడిఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన 9000 కోట్ల రూపాయల స్కాలర్షిప్ మరియు ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయనీ, సంక్షేమ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు ఇవ్వాల్సిన కాస్మోటిక్ చార్జీలు, డైట్ బిల్లులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. మహాసభ పలు అంశాలపై తీర్మానాలు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని,రాష్ట్రంలో విద్యార్థి సంఘ ఎన్నికలు నిర్వహించాలని, పెండింగ్ స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, మెస్ కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ అధ్యాపక,నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్ డిగ్రీ కళాశాలల్లో, యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, తగు బడ్జెట్ కేటాయించాలని కోరారు. ప్రారంభ సభలో అరుణోదయ కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి, సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జాటోత్ కృష్ణ, మధుసూదన్ రెడ్డి, భాస్కర్ , పూర్వ విద్యార్థి నాయకురాలు సంధ్య, పిడిఎస్ యూ జిల్లా మునిగెల శివ ప్రశాంత్, వీరభద్రం ,భానోత్ నరేందర్, సాయి,తరుణ్,స్పందన, జార్జి, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితునికి కారుణ్య చేయూత



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

పట్టణానికి చెందిన ప్రముఖ సేవా సంస్థ కారుణ్య ఫౌండేషన్ మరో నిరుపేద కిడ్నీ వ్యాధి గ్రస్తునికి చేయుతనందించింది. బొబ్బిలి పట్టణంలో ఉన్న అంట్యాకుల వీధికి చెందిన షేక్ షాజహాన్ గత కొంత కాలంగా కిడ్నీ వ్యాదితో బాధపడుతూ విశాఖపట్నంలో చికిత్స తీసుకొని బొబ్బిలి వచ్చి వారానికి మూడు పర్యాయాలు పార్వతీపురం ఏరియా హాస్పిటల్ లో డయాలసిస్ చేయించుకుంటున్నాడు. పేదవాడు కావటంతో వైద్య ఖర్చులు భరించటం,భార్య ,బిడ్డల కుటుంబం పోషణ కష్టమవుతుంది.ఆర్థిక సమస్యలతో తీవ్ర ఆందోళన, ఆరోగ్యం సహకరించకపోవటం తో ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్న షాజహాన్ పరిస్థితిని హుదా ముస్లిం వెల్ఫేర్ సంస్థ సభ్యులు కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు ను సంప్రదించగా షేక్ షాజాహాన్ దీనమైన పరిస్థితిని చెప్పటంతో తక్షణమే కారుణ్య సంస్థ చైర్మన్ జె సి రాజు సభ్యులు రమేష్ , చిన్నారావు, శర్మ, రామ కృష్ణలు స్పందించి 10 వేల రూపాయలను అంట్యాకుల వీధిలో ఉన్న ఆయన గృహానికి వెళ్లి సోమవారం అందజేశారు. వచ్చేనెల మరో 10 వేల రూపాయలు అందిస్తామని జె సి రాజు తెలియజేశారు. అలాగే హుదా ముస్లిమ్ వెల్ఫేర్ సంస్థ ప్రతినిధులు రఫీ, జాఫ్ఫార్ లు కూడా షాజహాన్ కు 5 వేల రూపాయలను అందజేశారు.ఈ కార్యక్ర మంలో షేక్ మీరా,షేక్ సాఫి తదితరులు పాల్గొన్నారు...

# నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఉదయం 8 గంటలకు బొబ్బిలి పీఏసీఎస్ (సొసైటీ) కార్యాలయం నందు ప్రారంభిస్తు న్నట్లు ఎమ్మెల్యే బేబినాయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున బొబ్బిలి నియోజకవర్గ కూటమి నాయకులు, కార్య కర్తలు మరియు రైతులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఎమ్మెల్యే బేబినాయన పిలుపునిచ్చారు...

# కామల్ల మాణిక్యం దశ దిశ కార్యక్రమం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం**



ఆళ్లపల్లి మండలం మాలా మహానాడు జిల్లా నాయకులు కామల్ల రాంబాబు అమ్మ కామల్ల మాణిక్యమ్మ దశ దిశ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు కూరపాటి రవీందర్.జిల్లా నాయకులు సూదాం నాగరాజు. సూదాం నాగార్జున. వాసు. అజయ్ తతితరులు పాల్గొన్నారు

## రాజ్ మహమ్మద్ జాన్ భీ మెమోరియల్ ఆధ్వర్యంలో

# ఉచిత కంటి వైద్య శిబిరం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

చంద్రుగొండ మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో రాజ మహమ్మద్ జాన్బీ మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంలో రజాక్ అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో సోమవారం మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తిప్పనపల్లి పంచాయతీ లోని అహ్మద్ నగర్,వెంకటాపురం, తిప్పనపల్లి గ్రామాలకు చెందిన సుమారు 150 మంది రోగులను పరీక్షించి మందులను ఉచితంగా అందజేశారు. శాస్త్ర చికిత్స అవసరమైన 15 మంది రోగులకు కంటి శాస్త్ర చికిత్స చేసేందుకు వెంటనే తమ వాహనంలో ఖమ్మం లోని మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు తరలించారు. వారికి ఉచితంగా శస్త్ర చికిత్స చేయనున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా 2000 రూపాయలు విలువచేసే ఉచిత ఫ్యామిలీ ప్రివిలైజ్ కూపన్లను ఉచితంగా గ్రామస్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పీకే ఎం ఖాన్, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ట్రస్ట్ చర్మన్ పాషా జునేడ్,ఐ ఎన్ టి యు సి సభ్యులు కొమరయ్య, ఎస్కే గౌస్, సీతారామరాజు, మహేష్, రజాక్,వెంకటేశ్వర్లు పంచాయతీ సెక్రెటరీ సిహెచ్ శివ నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ ధరావత్ రామారావు, మచ్చా కుమార్, జాకీర్ హుస్సేన్, యాకూబాలి, ఆకుల రాంబాబు, హాస్పిటల్స్ సిబ్బంది దేవేందర్, పాషా మల్లికార్జున్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైభవంగా కార్తీక సోమవారం పూజలు

- సత్యనారాయణ స్వామి వ్రతం పూజలు
- పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల దంపతులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాల్వంచ టౌన్.కార్తీక మాసంచివరి సోమవారం సందర్భంగా వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రతం పూజలు నిర్వహించారు. దేవాలయ ప్రధాన పూజారి కందాల సింహాద్రి ఆనందకుమారాచార్యులు ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించారు. సుమారు 40 దంపతులు పీటల మీద కూర్చొని వ్రతం ఆచరించారు.ఈ పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో నిర్వాహకులు కిలారి సుజాత, సత్యవతి, సావిత్రి, అన్నపూర్ణ, లోగాని విజయ ,రాణి,కళావతి,మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య,వై వెంకటేశ్వరరావు, పైడిపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

## స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

చర్ల మండలం కుదునూరు మరియు సత్యనారాయణ పురం మరియు చర్ల మరియు మేడివాయ మరియు గోమ్మగూడెం గ్రామంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు రైతులు, మండల అధికారులు, మండల నాయకులు సమన్వయంతో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.మాట్లాడుతూ రైతే రాజు అన్న నినాదంతో రైతు కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన వెంటనే అధికారులు తీసుకొవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ చోరికి వ్యతిరేకంగా గాంధీ భవన్ లో మహా నిరసన

## పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్న భద్రాద్రి ఐవైసి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం.తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఓట్ చోరికి వ్యతిరేకంగా గాంధీ భవన్ లో మహా నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ భాను చిబ్, రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ఇతర ముఖ్య నేతలు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో దేశం ప్రమాదంలో ఉందని, దేశవ్యాప్తంగా ఎలక్షన్ కమిషన్, కేంద్ర ప్రభుత్వం కలిసి ఓట్లు చోరీ చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వివిధ మాధ్యమాల ద్వారా ఈ బాగోతాన్ని ఎండగడుతున్నారని, ఆయన పోరాటానికి మద్దతుగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటం చేసేందుకు భద్రాద్రి జిల్లా యువజన కాంగ్రెస్ శ్రేణులు విస్తృతం ప్రచారం చేసి తెలంగాణలో సర్ పేరిట ఓట్లు తొలగించే ప్రమాదం రాకుండా అడ్డుకోవాలన్నారు. గులాం మతిన్, రామ్మూర్తి,సదా, అశోక్ బబ్లు, పినపాక అసెంబ్లీ ప్రెసిడెంట్ తరుణ్ రెడ్డి, మండల ప్రెసిడెంట్ శ్రీకాంత్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మౌనిష్ గౌడ్, భద్రాచలం వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్, అశ్వరావుపేట వైస్ ప్రెసిడెంట్ కిషోర్, చైతన్య నాయుడు, కరుణ్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో వ్యక్తికి జీవిత ఖైదు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం జిల్లా కోర్టు.పోక్సో కేసులో వ్యక్తికి జీవిత ఖైదీ మరియు 10 వేల రూపాయలు విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ( ఫోక్సో స్పెషల్ జడ్జ్. అదనపు ఇంచార్జి)ఎస్. సరిత మంగళవారం తీర్పు చెప్పారు. వివరాలు ఇలాఉన్నాయి చంద్రుగొండ మండలం, తిప్పనపల్లి గ్రామం కి చెందిన యువతి తన ఫిర్యాదులో మైనర్ అమ్మాయినీ చంద్రుగొండ మండలం తిప్పనపల్లి కి చెందిన సయ్యద్ లాలూ ఏ లాల్ మియా పై 2023 /08/06 వ తేదీన అగాయిత్యం చేయగా అట్టి విషయం పైన చంద్రుగొండ పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా ఇన్స్పెక్టర్ ఏం . రవి కేసు నమోదు చేసుకోగ, సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ షేక్ అబ్దుల్ రెహమాన్ దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 14 మంది సాక్షులను విచారించారు. సయ్యద్ లాలు ఏ లాల్ మియా పై నేరం రుజువు కాగా జీవిత ఖైదీ, పదివేల రూపాయల జరిమానా జరిమానా చెల్లించనీ యెడల ఒక సంవత్సరం సాధారణ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీవీడీ లక్ష్మి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి. రాఘవయ్య ,లైజాన్ ఆఫీసర్ ఎస్. వీరభద్రం (కోర్టు డ్యూటీ ఆఫీసర్) బి . లక్ష్మణ్ లు సహకరించారు.

## దివ్యాంగుడుకి ట్రై సైకిల్ అందజేత !



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి పట్టణ పరిధిలో గల ఇందిరమ్మ కాలనీ కి చెందిన దివ్యాంగుడు దేవులపల్లి పాపారావు కు ఎమ్మెల్యే బేబినాయన తన సొంత నిధులతో ట్రై సైకిల్ కొని సోమవా రం సాయంత్రం బొబ్బిలి కోటలో అతనికి అందజేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు బేతనపల్లి శ్రీరామ్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు..

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండలంలో అఖిలపక్షం రైతు సంగం మార్కెట్ యార్డ్ సందర్శన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

చంద్రుగొండ మండలం.మునుపు జరిగింది పలు విషయాల మీద తెలుగుదేశం పార్టీమండలాధ్యక్షుడు వారాది సత్యనారాయణ మాట్లాడారు మార్కెట్ యార్డ్ లో వే బ్రిడ్జి గోదాం పైకప్పు నిర్మాణము అంతర్గత సిసి రోడ్లు మార్కెట్ లోపల జామాయిల్ ఇతర మారుజాతి మొక్కలను తొలగించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి చాపల మడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మార్కెట్ యార్డులో మినిమం మౌలిక వసతులు త్రాగునీరు టాయిలెట్స్ రైతులు కావలసిన పట్టాలు ఏర్పాటు చేయాలని చెప్పారు అదేవిధంగా సుందరయ్య అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు విప్పర్ల.వెంకటేశ్వర్లు మాట్లాడారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు కిలారి ప్రసాద్ బోడెం గోపాలకృష్ణ కొదుమూరి సత్యనారాయణ మల్లేష్ బి విజయలక్ష్మి పి వెంకటి పి వేణు ఎన్ రాంబాబు తేజ ఆటో సిహెచ్ కిరణ్ బి సోమయ్య ఎన్ రాములు ఎన్ ఎన్ రామారావు కొరయ్య బిలాలు జబ్బ నరసమ్మ హెూకం రాధ వేప సీత రాములు ఈసం మంగతాయారు తాటి పూర్ణమ్మ ఈసం ఉమామహేశ్వరరావు బచ్చల లక్ష్మయ్య గుంపెన సూరయ్య వెంకటేశ్వర్లు

# చిన్నశేష వాహనంపై పరమ వాసుదేవుడు అలంకారంలో

## శ్రీ పద్మావతి అమ్మవారి అభయం





**తిరుపతి (ఎల్లో సింగం)**
తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల మొదటిరోజైన సోమవారం రాత్రి శ్రీ పద్మావతి అమ్మవారు పరమ వాసుదేవుడు అలంకారంలో చిన్నశేషవాహనంపై అభయమిచ్చారు. మొదటి వాహనం చిన్నశేషుడు. చిన్నశేష వాహనంపై అమ్మవారు జీవకోటిని ఉద్ధరించే లోకమాతగా దర్శనమిస్తారు. శేషభూతమైన ఈ ప్రపంచం సిరులతల్లి రక్షణలో సుఖాన్ని పొందుతోంది. ఈ వాహనంపై అమ్మవారి దర్శనం వల్ల యోగసిద్ధి చేకూరుతుందని భక్తుల విశ్వాసం.వాహనసేవలో శ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీ చిన్నజీయర్ స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జెఈవో శ్రీ వి.వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి.మురళీకృష్ణ, ఆలయ డెప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఆలయ అర్చకులు బాబుస్వామి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## "'ప్రజా సమస్యల పరిష్కార వేదిక(PGRS)' కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్

**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**
పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ శ్రీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి



పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 14 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటుగా డిసిఆర్బీ సిఐ ఆదాం, ఎస్సై రమేష్ నాయుడు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మహేశ్వరి ఘన సన్మానం

### - ఉమ్మడి శెట్టిపల్లి నాయకుల ఆధ్వర్యంలో కార్యక్రమం




**తిరుపతి (ఎల్లో సింగం):**
మంగళం పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ తిరుపతి రూరల్ మండలం మహిళా అధ్యక్షురాలు ఆర్. మహేశ్వరి ఆంధ్రప్రదేశ్ లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్గా ఇటీవల నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంగళం టిడిపి కార్యాలయంలో ఉమ్మడి శెట్టిపల్లి గ్రామ కమిటీ, కూటమి కుటుంబ సభ్యులు మహేశ్వరిని ఘనంగా సన్మానించారు.మా పంచాయతీ నుంచి ఒక మహిళగా ఈ బాధ్యత లభించడం ఎంతో గర్వకారణమని మాట్లాడుతూ, ఈ అవకాశం కల్పించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పులివర్తి సుధా రెడ్డి మరియు పలువురు నాయకులకు మహేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు.సన్మాన కార్యక్రమంలో ఉమ్మడి శెట్టిపల్లి నాయకులు ఈశ్వరయ్య, పెరువు భాస్కర్, సురేష్, చలపతి, రవి, నాగేశ్వరరావు, వార్డు సభ్యులు నాగరాజు, మంగళం గ్రామ పంచాయతీ అధ్యక్షుడు సురేష్ నాయుడు, ప్రధాన కార్యదర్శి రవిచంద్రతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయం వద్ద అన్నప్రసాదం

### - ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం**
చర్ల మండలం, కలివేరు గ్రామంలో మరియు చర్ల కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం నందు అన్నప్రసాద కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముందుగా శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ప్రజలకు అన్నప్రసాదం వడ్డించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, మండల నాయకులు కలిసి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారిని శాలువాతో సన్మానించారు.



## సంగాం శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయానికి హెూరేత్తినభక్తులు

**రాజాం వంగరఎల్లో సింగం**
ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రంలో ఒక టైనశ్రీ సంగాం సంగమేశ్వరదేవస్థానానికి భక్తులు హెూరేత్తారం కార్తికమాసం ఆకరి సోమవారం కావడంతో భక్తులు శ్రీ స్వామివారి దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో సంగాం శ్రీ సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు వేకువజాము నుండి త్రివేణి నది స్నానాలుఆచరించి స్వామి వారి అతి భక్తిశ్రద్ధలతో స్వామివారికి టెంకాయ పాలాభిషేకంతో పంచ అమృత్యాలతో స్వామివారికి అభిషేకం ఆశ్రయించి బిల్వపత్ర పుష్పాలతో పూలమాలతో స్వామివారిని అలంకరించి స్వామి వారికి అతి ప్రీతికరమైన విభూదితో పూజలు ఆచరించారు అనంతరం ఆలయప్రాంగణంలో ఉన్న. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని భక్తులు పసుపు కుంకుమలతో స్త్రీలుపూజలు ఆచరించి అమ్మవారిని భక్తి శ్రద్ధలతో కొనియాడారు. ఆలయానికి కొంత దూరంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ని భక్తులు దర్శించు కొన్నారుఅనంతరం ఆలయ ప్రాంగణంలో జరిగే అనధాన కార్యక్రమాలు పాల్గొని భక్తులు అన్న ప్రసాదా న్నిస్వీకరించారు



## నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**మదనపల్లి (ఎల్లో సింగ)**
మదనపల్లి నియోజకవర్గం రెడ్డీస్ కాలనీ నందు తుమ్మల కృష్ణప్ప నాయుడు (TKN ఎస్టేట్స్ అధినేత) వారి నూతన గృహప్రవేశ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి



మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ,టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెండ్ల విద్యాసాగర్, సీడ్ మల్లికార్జున నాయుడు ,తెలుగు యువత నాయకులు మహబూబ్ ఖాన్, శివాలయం డైరెక్టర్ వరప్రసాద్, జెసి రెడ్డప్ప, బండి అమర, బిజెపి యువ నాయకులు శ్రీకాంత్ పాల్గొన్నారు..

# సీఐఐ భాగస్వామ్య సదస్సు సూపర్ సక్సెస్ : యార్లగడ్డ

## రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలు...మూడు ప్రాంతాలు సమాన అభివృద్ధి...



గన్నవరం, ఎల్లో సింగం :
విశాఖపట్నంలో జరిగిన సిఐఐ భాగస్వామ్య సదస్సు అంచనాలకు మించి విజయవంతమైందని ఈ సదస్సు ద్వారా రాష్ట్రంలో రూ.13.26లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఒప్పందాలు కుదుర్చుకోగా 16.13 లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భాగస్వామ్య సదస్సు విశాఖపట్నంలో నిర్వహించినప్పటికీ ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర, రాయలసీమ మూడు ప్రాంతాల్లోనూ సమానంగా పెట్టుబడులు పెట్టేలా మంత్రి లోకేష్ పారిశ్రామికవేత్తలకు దిశానిర్దేశం చేశారని వివరించారు. పవర్ సెక్టార్, డ్రోన్ రెన్యువబుల్ ఎనర్జీ, టెక్స్ టైల్ హబ్ గా రాయలసీమ, క్వాంటం, ఆక్వా, పోర్టు ఆధారిత ఇండస్ట్రియల్ హబ్ గా కోస్తా ఆంధ్ర, డాటా టెక్నాలజీ, ఏఐ సంస్థలు ఉత్తరాంధ్రలో ఏర్పాటు అవుతున్నాయని తద్వారా మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. వీటితోపాటు ప్రతి నియోజకవర్గంలో ఒక ఎమ్.ఎస్.ఎం.ఈ పార్కును ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం ద్వారా అన్ని నియోజకవర్గాల్లో పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని తద్వారా నిరుద్యోగులకు స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని యార్లగడ్డ పేర్కొన్నారు. విశాఖ సదస్సులో రూ. 13. 26 లక్షల కోట్ల పెట్టుబడులతో, 16.13 లక్షల మందికి ఉద్యోగాలు లభించేలా 613 ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు చెప్పారు. సదస్సుకి ఒకరోజు ముందే రూ.3.65 లక్షల కోట్ల పెట్టుబడులతో 1.26 లక్షల ఉద్యోగాలు కల్పించేలా 35 సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకోవడాన్ని బట్టి చూస్తే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారన్న విషయం తేటతెల్లమవుతుందన్నారు. సదస్సు తొలి రోజు రూ.28.26 లక్షల కోట్ల పెట్టుబడులతో, 12.05 లక్షలు మందికి ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు యార్లగడ్డ వివరించారు. జగన్మోహన్ రెడ్డి వేధింపులతో భయపడి వెళ్లిపోయిన రెన్యూ, హీరో ఫీచర్స్, ఏబీసీ సంస్థలు రాష్ట్రానికి తిరిగి వచ్చి పెట్టుబడులు పెడుతుండటం చంద్రబాబు పై పారిశ్రామికవేత్తలకు ఉన్న నమ్మకానికి, కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా ఎమ్మెల్యే వెంకట్రావ్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసి ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని యార్లగడ్డ కొనియాడారు. ఐటీ శాఖ మంత్రి లోకేష్ రాష్ట్రంలోని ఐటీ యువతకు స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పెద్ద సంఖ్యలో ఐటీ సంస్థలను రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారని లోకేష్ కృషి ఫలితంగా ఇప్పటికే ఐటీ సంస్థలు రాష్ట్రానికి క్యూ కట్టాయని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వ కృషి తో రానున్న మూడేళ్లలో రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో పరిశ్రమలు ఏర్పాటు అవడంతోపాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని యువతకు యార్లగడ్డ భరోసా ఇచ్చారు.

## రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్ గా మార్చేందుకు చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి అమోఘంప్రభుత్వ విప్



నందిగామ ఎల్లో సింగం రిపోర్టర్
రెండు రోజులు పాటు విశాఖ వేదికగా జరిగిన సి.ఐ.ఐ సమ్మిట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ కు భారీ ఎత్తున పెట్టుబడులు రాబోతున్నాయని ఇకనుంచి రాష్ట్ర దశ దిశ ఊహించనంతగా మారనున్నదని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు హర్షం వ్యక్తం చేశారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఎంపీ గారు, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు , శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ,మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న , నాగుల్ మీరా తో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.బి
ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ రాష్ట్రం కోసం ఎంతగా శ్రమిస్తున్నారో విశాఖ సమ్మిట్ ద్వారా రుజువైందన్నారు. మొత్తం 613 ఒప్పందాల ద్వారా 13.25 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు వివిధ కంపెనీలు ముందుకు వచ్చాయని తెలిపారు. వీటి ద్వారా 16 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని చెప్పారు. పరిశ్రమలు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు రాష్ట్రంలో ఉండే భౌగోళిక వసతులు చూసి పారిశ్రామికవేత్తలు కంపెనీల ఏర్పాటుకు ఉత్సాహం చూపారని అన్నారు. సిఆర్డిఏ, ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, టూరిజం, మున్సిపల్ వంటి కీలక శాఖలో ఒప్పందాలు జరిగాయన్నారు. రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్ గా మార్చేందుకు చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి అమోఘమైనదని తంగిరాల సౌమ్య కొనియాడారు. మరోవైపు రాష్ట్రంలో ఒక ప్రాంతానికి మాత్రమే కాకుండా మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు తీసుకొచ్చేలా కృషి చేశారని అన్నారు.రాయలసీమకు రెన్యువబుల్ మ్యానుఫ్యాక్చరింగ్ రంగాల్లోనూ, కోస్తాంధ్రకు క్వాంటం, పెట్రో, ఆక్వా, పోర్టు ఆధారిత రంగాల్లోనూ, ఐటీ ఏఐ ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలలో విశాఖకు అధికంగా పెట్టుబడులు వచ్చాయన్నారు. అలాగే భవిష్యత్తులో ప్రతి నియోజకవర్గానికి ఒక ఎం.ఎస్ ఎంఈ పార్కును ఏర్పాటు చేసి ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారు చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమీ ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రశంసించారు. గతంలో జీనోమ్ వ్యాలీ, మైక్రోసాఫ్ట్ వంటి ఐటీ దిగ్గజ కంపెనీలను హైదరాబాదుకు తీసుకువచ్చి అభివృద్ధి సృష్టించిన చంద్రబాబు నాయుడు ప్రస్తుతం మన ప్రాంతానికి ఒక ప్రధాన

## మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలిసిన మన్నూరు సుగుణమ్మ




తిరుపతి (ఎల్లో సింగం)
సోమవారం తిరుపతి పద్మావతి గెస్ట్ హౌస్ నందు ఎండోమెంట్ మినిస్టర్ ఆనం రామనారాయణ రెడ్డి కలసిన ఆంధ్రప్రదేశ్ బ్యూటిషన్ గ్రీన్ కార్పొరేషన్ చైర్మన్, తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ యాదవ్ సంగం కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ , తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ , తిరుపతి నగర అధ్యక్షులు చిన బాబు, రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ ,తిరుపతి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంక్ శాంతమ్మ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 58వ గ్రంథాలయ వారోత్సవాలు..



వీ.కోట నవంబర్ 17 /ఏల్లో సింగం
వి.కోట గ్రంథాలయంలో 58 వ జాతీయ గ్రంథాలయం వారోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ జి.శ్రీనివాసులుఏవాసు విచ్చేసి గ్రంథాలయం వల్ల ఉపయోగాలు వాటి ఆవిష్కరణ గురించి పిల్లలకు చక్కగా వివరించారు. కళాభారతి ఫౌండేషన్ అధ్యక్షులు డా// రఘుపతి ఈ కార్యక్రమానికి ముఖ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమం లో భాగంగా కవి సమ్మేళనం నిర్వహించడం జరిగింది. అందులో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నుంచి ఉపాధ్యాయులు టి. మంజుల, యు. సేనావతి మరియు బి. విజయ మొదలైన వారు వాళ్ళ కవితలతో పిల్లల కు చక్కని సందేశాల్ని అందించారు. ఇంకా చాలా మంది కవులు పాల్గొన్నారు. కవిపుంగవుల కవితలు చాలా అద్భుతం. అందరికి సత్కారాలు ఇచ్చి ప్రశంసించడం జరిగింది.

## టిడిపి పార్టీ సమన్వయ కమిటీ సమావేశం...



శాంతిపుర నవంబర్ 17 /ఏల్లో సింగం
శాంతిపురం మండలం 121 పెద్దూరు గ్రామంలో నిర్వహించిన పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొని స్థానిక నాయకులు, కార్యకర్తలతో పార్టీ బలోపేతంపై చర్చించారు గ్రామస్థాయిలో కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరే విధానంపై సూచనలు ఇచ్చి, బూత్ స్థాయి సమన్వయాన్ని బలపరచాల్సిన అవసరాన్ని వివరించారుఅదే సమయంలో, రాష్ట్ర అభివృద్ధి పథంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయికి చేరవేసే దిశగా చర్యలు చేపట్టాలని సూచించాను. గ్రామాలు%-%మండలాలలో అభివృద్ధి, సంక్షేమం వేగంగా ముందుకు సాగేందుకు పార్టీ నిర్మాణం మరింత శక్తివంతంగా ఉండాలని చెప్పారు.అలాగేకార్యకర్తల అభిప్రాయాలు విని, రాబోయే కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసే దిశగా అవసరమైన అంశాలను నాయకులు సమీక్షించారు

## శ్రీనాథ్ కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



కుప్పం, నవంబర్,17/ఏ ల్లోసింగం
కుప్పం మున్సిపల్ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన శ్రీనాథ్ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శ్రీనాథ్ కుటుంబాన్ని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సోమవారం పరామర్శించారు. శ్రీనాథ్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. శ్రీనాథ్ ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్సీని శ్రీనాథ్ కుటుంబీకులు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజ్ కుమార్, స్వతేంద్ర శేఖర్, అప్పు, మంజు, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎస్టీ కమిషన్ చాలా బలంగా పని చేస్తుంది

**- ఎస్టీలకు అన్ని అంశాల్లో ప్రాధాన్యత ఉంటుంది.. ఎమ్మెల్యే దగ్గుపాటి**

**-ఎస్టీ కమిషన్ ఛైర్మన్, సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు**

**-విజయవాడలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన దగ్గుపాటి**

అనంతపురం (ఎల్లోసింగం)

రాష్ట్రంలో ఎస్టీ కులాల వారి హక్కులు, అభ్యున్నతి కోసం ఎస్టీ కమిషన్ బలంగా పని చేస్తుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సోమవారం విజయవాడలో తుమ్మల కళా క్షేత్రంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ ఛైర్మన్, ఇతర సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఎస్టి కమిషన్ ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సొల్ల బొజ్జి రెడ్డి, సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన వెంకటప్ప, ఇతర కమిషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా జిల్లాకు చెందిన వెంకటప్పకు ఎస్టీ కమిషన్ సభ్యుడిగా అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. నూతన కమిటీ సభ్యులు ఎస్టీలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్నింటినీ అందించేందుకు కృషి చేస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ఎస్టీలకు అన్ని అంశాల్లో ప్రధాన్యత ఇస్తుందన్నారు. ఎస్టీల్లో వెనుకబడిన వారి కోసం ప్రత్యేకంగా కొన్ని కార్యక్రమాలు చేపట్టనుం దన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఎస్టీలకు తన వంతుగా సహకారం అందిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, అనంతపురం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా దర్బార్ లో పలు ప్రజా సమస్యలు వెల్లువ

### సకాలంలో పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఎమ్మెల్యే విజయ చంద్ర



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి

.:ఎమ్మెల్యే టిడిపి కార్యాలయం లో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుంచి పలు సమస్యల పై నేరుగా అర్జీలను స్వీకరించిన పార్వతీపురం ఎమ్మెల్యే విజయచంద్ర . పార్వతీపురం నియోజవకవర్గం రోడ్ల ఏర్పాటు, భూ ఆక్రమణలు, రెవెన్యూ, విద్యుత్ సమస్యలు, ఇంటి స్థలాలు, పక్కా ఇండ్ల, పింఛన్లు కొరకు, తదితర అంశాలపై పలువురు అర్జీల రూపంలో ఎమ్మెల్యే విజయచంద్ర కి తెలియజేయడం జరిగింది. ప్రజా దర్బారులో ప్రజలు ఇచ్చిన అర్జీలు, ఫిర్యాదు పత్రాలను పరిశీలించి, సంబంధించిన శాఖ అధికారులకు అందజేసి, వెంటనే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది.

## ఇమాంలు మౌజానుల గౌరవ వేతనాల బకాయిలు అన్ని 24 గంటల్లో 90 కోట్లు నేరుగా ఖాతాల్లో వేయడం హర్షణీయం

### డ్వాక్రా సాధికారక సంస్థ అధ్యక్షురాలు షేక్. జానీ బేగం..

గుంటూరు, నవంబర్ 17(ఎల్లోసింగం)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధి కోసం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం ?90 కోట్లు రూపాయలు.ఈ నిధులు కేవలం బడ్జెట్ సంఖ్యలు కావు అవి మన పిల్లల భవిష్యత్తు,మన యువతకి అవకాశం,మన వృత్తులకు బలమైన ఆదారం.ఈ నిర్ణయం తీసుకోవడంలో గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి దూరదృష్టి,పాలనా నిబద్ధత స్పష్టంగా కనిపిస్తుందని జానీ బేగం అన్నారు.మస్జిద్‌లలో సేవ చేస్తున్న ఇమామ్స్,మౌజైన్స్ ల గౌరవ వేతనం పెంపు మరియు విడుదల ఇది మతపరమైన సేవ చేస్తున్న పెద్దల గుర్తింపును ప్రభుత్వం గౌరవించినట్లే అని వారి సేవకు మతపరమైన సేవ చేస్తున్న పెద్దల గుర్తింపును ప్రభుత్వం గౌరవించినట్లే అని వారి



సేవకువిలువ ఇచ్చిన ప్రభుత్వం%ా% నిజంగా అభినందనీయమని జానీ బేగం అన్నారు.ప్రభుత్వం తీసుకుంటున్న స్పష్టమైన నిర్ణయాలు,పారదర్శక పాలన, మరియు ప్రతి వర్గాన్ని ముందుకు తీసుకెళ్లే సంకల్పం.ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడపడానికి లోకేష్ గారు యువ నాయకత్వం పవన్ కళ్యాణ్ గారు ప్రజా హక్కుల కోసం కట్టుబాటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు దేశవ్యాప్త సంస్కరణలు తీసుకెళ్తున్న దిశ మైనారిటీలకు కూడా నమ్మకం,భద్రతని కల్పిస్తోంది.మన సమాజానికి వచ్చిన ఈ అవకాశాలను,ఈ నిధులను సరైన రీతిలో వినియోగించుకోవడం అవగాహన కల్పించడం ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయికి తీసుకెళ్లడం ఇది మనందరి బాధ్యత అని జానీ బేగం అన్నారు.మైనారిటీల అభివృద్ధి, భద్రత,అవకాశాలు అన్ని కొత్త స్థాయికి వెళ్లే రోజులు వచ్చాయి.మన సమాజం ఈ అవకాశాన్నిఉపయోగించుకుంటూ ముందుకు నడవాలి గుంటూరు పార్లమెంట్ అంగన్వాడి మరియు డ్వాక్రా సాధికారక సంస్థ అధ్యక్షురాలు షేక్. జానీ బేగం అన్నారు.

## సమనత్వమే అయ్యప్పస్వామి మాల తత్త్వం : యార్లగడ్డ



గన్నవరం, ఎల్లోసింగం)

సమాజంలో పేద, ధనిక తారతమ్యం లేదని, కుల, మత బేదాలకు తావులేకుండా అందరూ సమానమే అన్న తత్వాన్ని అయ్యప్ప స్వామి మాల బోధిస్తుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అభిప్రాయపడ్డారు. బాపులపాడు మండలం అంపాపురం, రేమల్లె గ్రామాల్లో, విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామం పోరంకి రోడ్లోని శ్రీ స్ అపార్ట్మెంట్లో ఆదివారం రాత్రి జరిగిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శబరిమల వాసునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యార్లగడ్డ మాట్లాడుతూ ప్రజలందరూ సమానమే అన్న సత్యాన్ని అయ్యప్ప స్వామి మాల సూచిస్తుందన్నారు. పేద, ధనిక తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు ఐకమత్యంతో ఉండాలని అయ్యప్ప మాల నియమావళి పేర్కొన్నట్లు చెప్పారు. 41 రోజులపాటు నియమనిష్టలతో అయ్యప్పను కొలిచిన అనంతరం ఇరుముడి కట్టుకుని అయ్యప్ప సన్నిధికి చేరుకుని పదునెట్టాంబడి నెక్కి స్వామిని దర్శించుకోవడం ప్రత్యేక అనుభూతిని ఇస్తుందన్నారు. త్రికరణ శుద్ధితో స్వామిని కొలిచిన వారి కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారమై వెలసిల్లిన అయ్యప్పని దర్శించుకోవడం అదృష్టంగా పేర్కొన్నారు. కేరళ ప్రభుత్వ సూచనలను భక్తులందరూ తప్పనిసరిగా పాటించాలని, నదులు, కాలువల్లో స్నానం చేసేటప్పుడు ముక్కులోకి నీరు పోకుండా జాగ్రత్త వహించాలని, సురక్షిత నీటిని సేవించాలని శబరిమల వెళ్ళే అయ్యప్పస్వాములు, భక్తులకు సూచించిన యార్లగడ్డ, భక్తుల శబరిమల యాత్ర విజయవంతం కావాలని కాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ అధినేత నారా భువనేశ్వరి పర్యటన వివరాలను పరిశీలిస్తున్నా ఎం ఎల్ సి



కుప్పం నవంబర్ 17(ఎల్లోసింగం)

కుప్పం ముద్దుబిడ్డ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ నారా భువనేశ్వరి కుప్పం నాలుగు రోజుల పర్యటనలో భాగంగా పరమసముద్రం సమీపంలో గల కేజీబీవీ పాఠశాలను సందర్శించనున్నారు. ఇందులో భాగంగా కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థినీలతో మాట్లాడడం జరిగింది. పాఠశాలలు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో లో కుప్పం టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### పంబా ప్రక్షాళన ఆందోళన్ త్వరలో

# ఆమరణ నిరాహార దీక్ష

### ప్రముఖ సంఘాసేవకుడు సుప్రీం కోర్ట్ న్యాయవాది అంబాసిడర్ ఆకుల సతీష్

కోట్లాదిమంది హిందూ సనాతనధర్మ అయ్యప్ప భక్తులు నియమాలతో అత్యంత భక్తి శ్రద్ధలతో వేళే కేరళ శబరిమల అయ్యప్ప దేవాలయం పంబానది తదితర ప్రాంతాలలో మరణకర సూక్ష్మజీవుల కారణంగా కేరళ రాష్ట్రములో మానవ మెదడు తినివేసే అమిబ మరణాలు విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల మంది అయ్యప్ప భక్తుల ప్రాణాలకు భరోసా ఇవ్వకుండా పంబానది ప్రక్షాళన చెయ్యకుండా భక్తులను అనుమతించడం కొట్లాదిమంది భక్తుల మరణాలకు కారణం అవుతుందని ఇది తీవ్రమైన మానవహక్కుల ఉల్లంఘన అని దీనిపై కేంద్రప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికన శబరిమల పంబా ప్రక్షాళన చేపట్టాలని భక్తులు మరణిస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే భాద్యులని దీనిపై పార్లమెంట్ లో ప్రభుత్వం తక్షణమే హామీ ఇవ్వకపోతే శబరిమల పంబ ప్రక్షాళన ఆందోళణ్ చేపట్టి ఆమరణ నిరాహార దీక్షతో ప్రాణాలు విడవడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు అంబాసిడర్ డా.. ఆకుల సతీష్



# ప్రతీగింజనూ కొనుగోలు చేసేవిధంగా ఏర్పాట్లు చేసుకోవాలి

- దళారులను ఆశ్రయించి రైతులు నష్టపోవద్దు
- రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి
-చాతకొండలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

లక్ష్మీదేవిపల్లి మండలం. రైతులు పండించిన ప్రతిగింజనూ కొనుగోలు చేసేవిధంగా అధికారులు ఏర్పాటు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించినా సహించేదిలేదని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని చాతకొండ గ్రామంలో ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం, కొత్తగూడెం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని 'సోమవారం అయన ప్రారంభించారు. అనంతరం జరిగిన రైతు సభలో కూనంనేని మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండాసహకారసంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించకుండా, నాణ్యతా ప్రమాణాల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా, తరుగు పేరుతో కోత విధించకుండా సత్వరమే ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ఏమైనా సమస్యలు తలెత్తితే, తమ దృష్టికి తీసుకురావాలని, తక్షణమే పరిష్కరించడానికి కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా, కొనుగోలు చేసిన ధాన్యం యొక్క బస్తాలను తరలించడంలో ఆలస్యం జరగకుండా, ఎప్పటికప్పుడు మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు చెల్లించాల్సిన నగదును కూడా త్వరగా వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు. టార్పాలిన్లు, తూకాల పరికరాలు, తగిన బస్తాల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. ఈ నూతన కేంద్రం ఏర్పాటుతో చాతకొండ, పరిసర గ్రామాలకు చెందిన రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి దూరం వెళ్లాల్సిన అవసరం తప్పిందని, దీనివల్ల వారికి సమయం, రవాణా ఖర్చులు ఆదా అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మండే హన్మంతరావు, ఉపాధ్యక్షులు కూచుపుడి జగన్, డైరెక్టర్ చంద్రగిరి శ్రీనివాసరావు, తహసీల్దార్ శిరీష, ఎంపిడివో అంకుబాబు, ఎంపివో శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖా ఏఈ రాకేష్, సివిల్ సప్లై డీటీ మహేష్, విద్యుత్ శాఖా ఏఈ రఘురామయ్య, హౌసింగ్ ఏఈ డేవిడ్, ఆర్ఐ శివకృష్ణ, సిపిఐ నాయకులు దీటి లక్ష్మీపతి, నూనావత్ గోవిందు, మంద గ్రాబ్రియల్, కోడి లింగయ్య, వర్స లక్ష్మయ్య, మాధవరావు, మంకెన ప్రసాద్, క్రాంతిభూషణ్, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

# సతీష్ కుమార్ మరణం ఆత్మహత్య కాదు కుట్రపూరిత హత్య

తిరుపతి, (ఎల్లో సింగం)




CBI/CBCID విచారణకు తక్షణమే కేసు అప్పగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.పొన్నా రవికుమార్ రాష్ట్ర అధ్యక్షులు, కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి.తిరుమల తిరుపతి దే వస్థానంలో పరకామణి చోరీ కేసులో విజిలెన్స్ వింగ్ ఏవి ఎస్ ఓ గా బాధ్యతాయుతంగా పనిచేసిన మా శాలివాహన కుటుంబానికి చెందిన సతీష్ కుమార్ మరణం మాకు తీవ్ర ఆవేదన కలిగించింది. మృదుస్వభావి, అజాతశత్రువు, ఎవరితోనూ విభేదాలు లేకుండా నిజాయితీగా పనిచేసిన సతీష్ కుమార్ ఆత్మహత్య చేసుకునే వ్యక్తే కాదు. ఆయన పనిచేసిన పోలీస్ స్టేషన్లలో కూడా ఆయన సేవల గురించి మంచి పేరే వినిపించేది. ఇంటి నుండి బయలుదేరిన సమయంలో ఎలాంటి అనుమానాస్పద ప్రవర్తన లేదు ఎలాంటి ఆందోళన లేదు ఎలాంటి భయం లేదు. అతను రైల్వే స్టేషన్‌లో స్కూటర్ సాధారణంగా పార్క్ చేసి బయలుదేరిన తర్వాత అకస్మాత్తుగా ఆత్మహత్య చేసుకున్నాడు అనడం పూర్తి హాస్యాస్పదం. ఒక పోలీస్ అధికారి అయి ఉండి సూసైడ్ నోట్ కూడా రాయకపోవడం, సీన్ ఆఫ్ ఆఫెన్స్ వద్ద ఎక్కడా ఏ ఆధారమూ లేకపోవడం అత్యంత అనుమానాస్పదం. ఇది సాధారణ మరణం కాదు.ఇది స్పష్టంగా ప్లాన్ చేసిన హత్య. హత్యను ఆత్మహత్యగా మార్చే కుట్ర. సతీష్ కుమార్ వాంగ్మూలం బయటపడుతుందనే భయంతో కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా ఈ దారుణానికి పాల్పడినట్టు స్పష్టమైన సూచనలు కనిపిస్తున్నాయి. అదేకేసులో ఇప్పటివరకు నిందితులు అరెస్టు కాకపోవడం,విచారణ నత్తనడకన సాగడం ప్రభుత్వం మరియు పోలీసు వ్యవస్థ విశ్వసనీయతపై పెద్ద అనుమానాలను రేకెత్తిస్తోంది. కాబట్టి కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి తరపున శాలివాహనులందరం ఏకమై డిమాండ్ చేస్తున్నాము. ఈ కేసును వెంటనే CBIలేదా %జదీజ×ణ% కు అప్పగించాలి.నిష్పక్షపాత విచారణ జరిపించి నిజమైన నిందితులను బహిర్గతం చేసి కఠిన చర్యలు తీసుకోవాలి.సతీష్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలి.కేసులో ఉన్న సాక్షులందరికీ ప్రభుత్వ రక్షణ కల్పించాలి. ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా శాలివాహనుల భారీ నిరసన ప్రదర్శనలు నిర్వహించక తప్పదని పత్రికాముఖంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో పొన్నా రవికుమార్, రాష్ట్ర అధ్యక్షులు కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి, గూడూరు వెంకటేశ్వర్లు, ధరణికోట లక్ష్మయ్య, తిరునామలి రూపేష్ బాబు, వెంకటయ్య కుమ్మర సోదరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్దలతో కార్తీక దీపోత్సవం

## శ్రీ శ్రీ పెట్టే బసవేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు- భక్తులతో కిక్కిరిసిన ఆలయం





ఎల్లో సింగం న్యూస్ హొళగుంద నవంబర్ 17

మండల కేంద్రంలోనీ సోమవారం కార్తీకమాసాన్ని పురస్కరించుకుని శ్రీ పెట్టే బసవేశ్వర స్వామి దేవాలయంలో సాయంత్రం మహిళలు,యువకులు ఘనంగా కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ పెట్టే బసవేశ్వర స్వామి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవాని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సిద్దార్థ్ గౌడ హాజరయ్యారు.ప్రధానంగా ఈశ్వర,శ్రీ,ఓం,స్వస్తిక్ తదితర అకృతులలో ఏర్పాటు చేసిన దీపాలను వెలిగించడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.అలాగే ఆలయానికి వచ్చిన భక్తులకు శ్రీ పెట్టే బసవేశ్వర స్వామి మిత్రమండలి సభ్యులు ప్రసాదం అందజేశారు.అదేవిధంగా శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్రేశ్వర స్వామి దేవాలయంలో కూడా కార్తీక దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీ పెట్టే బసవేశ్వర స్వామి మిత్ర మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు...మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో కార్తీక మాసం సందర్భంగా 3 వ సంవత్సర కార్తీక దీపోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అజాత చెంబులింగ శివాచార్య మహా స్వామివారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అద్భుతమైన చిత్రాలపై దీపాలు వెలిగించారు గ్రామ భక్తాదులందరూ పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని చుట్టుపక్కల గ్రామాలు భక్తాదులో వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలి

## బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం




చర్ల మండలంరిటైర్డ్ ఉద్యోగులు పెన్షన్ బెనిఫిట్స రాక ఆవేదనకు గురౌతున్నారు. రిటైర్డ్ అయిన తర్వాత వచ్చే అమౌంట్ తో ఆడపిల్లల పెళ్ళిలు, అప్పులు తీర్చవచ్చని, ఉద్యోగం లేని కుమారులకు వ్యాపారం పెట్టించవచ్చుఅని, ఇంకా రిటైర్డ్ ఉద్యోగులకు పెళ్లి కాని అమ్మాయిలు ఉన్నారని, పెళ్లి ఏలా చేయాలని మానసిక ఆవేదన చెందుతున్నారని అన్నారు.

ఆరోగ్యం బాగోలేని వారు హెల్త్ కార్డులు పనిచేయక అనేక ఇబ్బందులు పడుతున్న రిటైర్డ్ ఉద్యోగుల ఏ ముఖ్యమంత్రి పాలనలో కూడా రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స ఆగలేదని, కెసిఆర్ ఉద్యోగులకు 30 శాతం పీ ఆర్ సీ పిట్మెంట్ 61 సంవత్సరాల వయోపరిమితి పెంచడం జరిగిందని తెలిపారు.

5 శాతం ఐఆర్ ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పీఆర్సీ, బకాయిలు ఉన్న డీఏలు వస్తాయిని ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులు ఆశపడి కాంగ్రెస్ ప్రభుత్వాని గెలిపిస్తే ఏమి న్యాయం జరిగిందని, 2023 నాడు ఏన్ని డీఏ లు పెండింగులో ఉన్నాయో రెండు సంవత్సరాలు గడిచినా ఇప్పటికి డీఏ లు అలాగే పెండింగులో ఉన్నాయని, డీఏ లు, నూతన పీఆర్ సీ లేదని ఉద్యోగసంఘాలు అడిగితే ఉచిత పధకాలు ఏది ఆపి మీకు ఇవ్వాలని నన్ను కోసిన పైస లేదని ముఖ్యమంత్రి అనడం దురదృష్టకరమన్నారు. ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో ఒక బాగమే కదా ముసలితనంలో అనేక సమస్యలకు ఉపయోగ పడతాయి అని ప్రభుత్వం దగ్గర దాచ్చుకున్న డబ్బులు ఇవ్వకపోవడం ఎంత బాధాకరమని, మహిళ రిటైర్డ్ ఉద్యోగులు నిరాహార దీక్షలు చేపట్టారని, ప్రభుత్వం ఉద్యోగులను రిటైర్డ్ ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, వెంటనే వారి పెన్షన్ బెనిఫిట్సను రిలీజ్ చేయాలని వారి పడే బాధలకు వారి కుటుంబలలో ఏమైన నష్ఠం జరిగితే ప్రభుత్వామే భాధ్యత వహించవలసి ఉంటుందని తెలియజేసారు.

# కాశిపెంట్ల వినాయక స్వామి ఆలయంలో కుంబాభిషేకం

## ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే

**-ఎమ్మెల్యే పులివర్తి నాని పూర్ణకుంభ స్వాగతం పలికిన నాయకులు కార్యకర్తలు**

**- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన పులివర్తి**

**-గ్రామంలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే**

**-గత వైసిపి పాలనలో చెరువుకు వచ్చే మొరవ కాలువ కోతకు గురైనప్పటికీ పట్టించుకోలేదని ఎమ్మెల్యే ఫిర్యాదు చేసిన రైతులు**





చంద్రగిరి, (ఎల్లో సింగం)

చంద్రగిరి మండలం, కాశిపెంట్ల పంచాయితీ దిగువ కాశిపెంట్ల గ్రామంలో ఆలయ నిర్మాణం పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ వినాయక స్వామి ఆలయ కుంభాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కుంభాభిసేకంకు గ్రామపెద్దలు, గ్రామస్థులు ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక ఆహ్వానం పలికారు. సోమవారం దిగువ కాశిపెంట్ల గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని మహిళలు హారతులు పట్టి తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. యువత బాణాసంచాతో, డప్పుల మోతలతో గ్రామంలో హెూరెత్తించారు. ఆలయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చకులు, గ్రామ పెద్దలు. వినాయక స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి.ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి ఎమ్మెల్యే పులివర్తి నాని దీవించారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ శ్రీ వినాయక స్వామి ఆలయ కుంభాభిసేకంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. దిగువ కాశిపెంట్ల గ్రామంలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. చెరువుకు మొరవ పారే కాలువ గత వైసిపి పాలనలో కోతకు గురవడంతో అప్పటి నాయకులు యంత్రాంగం పట్టించుకోలేదని వైసిపి పాలనలో కోతకు గురవడంతో అప్పటి నాయకులు యంత్రాంగం పట్టించుకోలేదని రైతులు ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన ఇరిగేషన్ అధికారులను త్వరితగతిన సమస్యను పరిష్కరించి చెరువు నీరు పొలాల పైకి వెళ్లకుండా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. చిన్న పిల్లలు, యువత, గ్రామస్థులు, పెద్దలు,ప్రజలు ఆయుఆరోగ్యలతో , అష్టఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని వినాయక స్వామి వారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సీతంపేటలో బాలల వారోత్సవాలు

సీతంపేట నవంబర్17(ఎల్లోసింగం)

మండలంలో ఈనెల 14నుంచి 20 బాలల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు సిడిపిఒ బి. సింహాచలమ్మ తెలిపారు. బాలిక దినోత్సవంసందర్భంగా మండలంలోని విద్యార్థిలంతా పౌష్టికాహారం తీసుకుంటూఉల్లాసంగా, సంతోషంగా ఉంటూ ఆటలో పాటలు పాడుతూ ఉంటూమంచిగా చదువుకోవాలని సూచించారు. బాలల సంరక్షణ జిల్లా అధికారిఅల్లు సత్యనారాయణ మాట్లాడుతూ దత్తత మాసోత్సవాలు సందర్భంగాజిల్లాలోని పిల్లలు లేని తల్లిదండ్రులు దత్తత ప్రక్రియ గూర్చి వివరించారు.జిల్లా లీగల్ ఆఫీసర్ పి.శ్రీధర్ మాట్లాడుతూ బాలికలంతా అభివృద్ధిసాధించినప్పుడే సమాజం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. స్త్రీ, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలికలే ప్రథమ స్థానంలో ఉండాలనిఆరోగ్యంగా, పౌష్టికాహారం తీసుకోవాలని, లింగ వివక్షకు గురికాకుండాబాలికలు ప్రథమంగా ఉండి మహిళ సాధికారత సాధించాలని కోరారు.కార్యక్రమంలో డిప్యూటీ డిఇఒ రామ్మోహన్ రావు, కెజిబివి ప్రిన్సిపాల్మాధవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి పథకాలపై 19న వర్క్ షాప్



సీతంపేట నవంబర్17(ఎల్లోసింగం)

జీవనోపాధి అవకాశాలు, స్వయం ఉపాధి పథకాలు, అర్హత ప్రమాణాలపై అవగాహన కల్పించేందుకు ఈనెల 19న సీతంపేట ఐటిడిఎమీటింగ్ హాల్లో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఐటిడిఎ పిఒ పవార్ స్వప్నిల్ జగన్నాధం ప్రకటనలో తెలిపారు.కార్యక్రమంలో వివిధ జీవనోపాధికార్యక్రమాలు, స్వయం ఉపాధి అవకాశాలు, వివిధ ప్రభుత్వ పథకాలపైఅవగాహన బ్యాంకు రుణం, రాయితీలపై ఆసక్తి కలిగిన గిరిజన యువతీ,యువకులకు అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని పిఒ పేర్కొన్నారు. ఈవర్క్ షా పునకు పదో తరగతి నుంచి పిజి వరకు విద్యార్హత కలిగిన వారు తమఆధార్ కార్డ్, పాన్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్, పాస్ పోర్ట్ ఫోటోస్ తో పాల్గొనాలనిఅన్నారు. ఈ కార్యక్రమానికి పాలకొండ, పాతపట్నం ఎమ్మెల్యేలుహాజరుకానున్నట్లు తెలిపారు. డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారులు, ప్రాజెక్ట్ డైరెక్టర్, శ్రీనిధి ఎజిఎంఅధికారులు హాజరవుతారని పేర్కొన్నారు.

# సింగరేణిలో ప్రాచీన యోగ దినచర్యపై అవగాహన సదస్సు

## సింగరేణి సి అండ్ ఎండి బలరాం ఐఆర్ఎస్ ఆదేశానుసారం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగంఎల్లో సింగం

కొత్తగూడెం ఏరియా జిఎం ఏం. షాలేం రాజు ఆధ్వర్యంలో జివిటిసి వారి సహకారంతో రుద్రంపూర్ ఏరియాలోని ఆర్ సి ఓ ఏ క్లబ్ నందు ప్రాచీన యోగ దినచర్య అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఏం షాలేం రాజు మరియు కొత్తగూడెం ఏరియా సేవాధ్యక్షురాలు జి మధురవాణి పాల్గొని, ఈ కార్యక్రమమును ఉదేశించి మాట్లాడుతూ ఉద్యోగులందరూ ఆరోగ్యంగా ఉంటేనే సంస్థలో రక్షణ, ఉత్పత్తి, ఉత్పాదకత బాగుంటుందని, దీనిలో భాగముగా ప్రాచీన యోగ దినచర్యను ఏర్పాటు చేయడమైనది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యోగ ట్రైనర్ షణ్ముఖ శివ చంద్ర , ఉద్యోగులకు ఆరోగ్యం మరియు పురాతన యోగ జీవనశైలి పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కలిపించారు.ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి , కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ ఉపేంద్ర బాబు, ఎస్ఓటు జియం జీవి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, జివిటీసీ మేనేజర్ బి లక్ష్మణ్ యోగ ట్రైనర్ శ్రీ షణ్ముఖ శివ చంద్ర సేవా సెక్రెటరీ వై అనిత, సేవ కో-ఆర్డినేటర్ సిహెచ్ సాగర్ మరియు ఇతర డిపార్టుమెంటు ఆఫీసర్లు, ఆఫీస్ సిబ్బంది, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ ఎడిటర్ మేనేజింగ్ డైరెక్టర్ V9 టీవీ కాళింగి శివ కి జాతీయ పురస్కారం




మచిలీపట్నం,ఎల్లో సింగం

జాతీయపత్రికా దినోత్స వం సందర్భం గా ఆంధ్రప్రదేశ్ కృష్ణ జిల్లా మచిలీపట్నం కు చెందిన %జ%9 టీవీ చీఫ్ ఎడిటర్ మేనేజింగ్ డైరెక్టర్ కాళింగి శివ కి నేషనల్ జర్నలిస్ట్ వెల్ఫేర్ బోర్డు (ఒడిశా) జాతీయస్థాయి పురస్కారం అందుకున్నారు. జాతీయస్థాయిలో వివిధ విభాగాలకు చెందిన 35 మంది సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా భువనేశ్వర్ లో జ్ఞాపికలు అందించి సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి v9 tv, చీఫ్ ఎడిటర్ మేనేజింగ్ డైరెక్టర్ కాళింగి శివ కు జ్ఞాపిక అందచేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఒడిస్సా లా అండ్ ఎక్సైజ్ మంత్రి పృధ్వీరాజ్ హరి చందన్ , లోక్ సభ ఎంపీ రవి నారాయణ్ బెహ్రా,జాజ్ పూర్ ఒడిస్సా మానవహక్కుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ శత్రుఘ్న పూజారి, ఒడిస్సా సమాచార పౌర సంబంధాల అధికారి

# ఘనంగా ఉంగుటూరు టీడీపీ అధ్యక్షుడు రవీంద్ర బాబు జన్మదిన వేడుకలు



ఉంగుటూరు, :ఎల్లో సింగం

ఉంగుటూరు మండలం తెలుగుదేశం పార్టీ (టీడీపీ) అధ్యక్షుడు కొలుసు రవీంద్ర బాబు జన్మదిన వేడుకలు సోమవారం గన్నవరం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకటేశ్వరావు, ఉంగుటూరు మండలం టీడీపీ ప్రధాన కార్యదర్శి కుందేటి చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రవీంద్ర బాబు వీరితో కలిసి కేక్ కట్ చేశారు.కార్యక్రమంలో ఆతుకూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు అట్లూరి రామ్ కిరణ్, పొట్టిపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు ఈసరి రవికుమార్, పెద్ద అవుటపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు మున్నా రామకృష్ణ పాల్గొన్నారు. అలాగే, యార్లగడ్డ విజయ్ బాబు, నాగబాబు, మనోజ్ రెడ్డి, యలమర్తి నిఖిల్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని రవీంద్ర బాబుకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. రవీంద్ర బాబు ఈ సందర్భంగా అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా టిడిపి నాయకుని జన్మదిన వేడుకలు



ఉంగుటూరు, ఎల్లో సింగం

ఉంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు కొలుసు రవీంద్ర జన్మదినోత్సవాన్ని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిపారు. సోమవారం సాయంత్రం విజయవాడ ఫన్ టైం క్లబ్ రోడ్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కొలుసు రవీంద్ర చేత ఎమ్మెల్యే వెంకట్రావు కేకు కోయించి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ పటిష్టత కోసం అంకితభావంతో పనిచేసే రవీంద్ర మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అట్లూరు శీను, అనంతరం సమస్యలు పరిష్కరించాలని పలువురు ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించిన ఆయన కొన్ని సమస్యలు స్పాట్లో పరిష్కరించగా మిగిలిన వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.